www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 38 సోమవారం, జూన్ 22, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# యోగాతో హెల్దీ ఆంధ్ర



బాబా రామ్‌దేవ్‌తో కలిసి చంద్రబాబు, లోకేశ్ యోగాభ్యాసం



**రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా యోగా సాధన**

**రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతామని సీఎం ప్రకటన**

**ఆగస్టు 15 నుంచి 'సంజీవని' ప్రాజెక్ట్ అమలు**

**స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో శాశ్వత యోగా మందిరాల నిర్మాణం**

**అమరావతి :**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన యోగా వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సామూహిక యోగాభ్యాసంలో పాల్గొన్నారుమిగతా 2లో...



# శారీరక ఫ్లెక్సిబిలిటీ మన లక్ష్యం కావాలి

**కోల్‌కతాలోని చారిత్రక రెడ్ రోడ్ వేదికగా జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రారంభించిన మోదీ**

**ఈ ఏడాది 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక థీమ్‌తో వేడుకలు**

**210 భారతీయ రాయబార కార్యాలయాల ఆధ్వర్యంలో 2,500 యోగా ప్రదర్శనలు**

**కోల్‌కతా :**
ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం (జూన్ 21, 2026) అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఏడాది భారతదేశపు ప్రధాన జాతీయ వేడుకకు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రక 'రెడ్ రోడ్' వేదికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సభకు స్వయంగా హాజరై, మిగతా 2లో...



## సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

**విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ పోలీస్ కస్టడీలో మృతి చెందినట్టు ఆరోపణలు**

**సిట్ ఏర్పాటు చేసిన పోలీస్ డిపార్ట్ మెంట్**

**ఐజీ రవి ప్రకాశ్ నేతృత్వంలో దర్యాప్తునకు ప్రభుత్వ ఆదేశం**

**సస్పెండైన సీఐ నాగరాజుపై హత్య, ఆధారాల ధ్వంసం ఆరోపణలు**

**సీఎం ఆదేశాలతో వేగవంతమైన దర్యాప్తు, సీఐ నాగరాజు విచారణ**

**విజయవాడ :**
విజయవాడలో సంచలనం సృష్టించిన యువకుడి కస్టడీ మృతి ఆరోపణల కేసు దర్యాప్తును ప్రభుత్వం వేగవంతం చేసింది. 25 ఏళ్ల గాదె సాయికృష్ణ అదృశ్యం, కస్టడీ మృతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు ఏపీ పోలీస్ శాఖ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. మిగతా 2లో...

## ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**5400కు పైగా కేంద్రాల్లో నిర్వహణ**

**హైదరాబాద్ లోనూ తరలివచ్చిన అభ్యర్థులు**

**న్యూఢిల్లీ :**
నీట్ యూజీ 2026 రీ టెస్ట్ ఆదివారం దేశవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా జరిగింది. దేశంలోని 551 నగరాల్లోని 5,440 కేంద్రాల్లోనూ, విదేశాల్లోని 14 కేంద్రాల్లోనూ ఈ రీ టెస్టును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించింది. ఈ పరీక్షకు 22.79 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్ లీక్ కారణంగా మే 3న జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన సంగతి తెలిసిందే. పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది.మిగతా 2లో...




# రేవంత్ ఢిల్లీ టూర్

**పలువురు కేంద్ర మంత్రులతో భేటీలు**

**పార్టీ అగ్రనేతలనూ కలిసే అవకాశం**

**న్యూఢిల్లీ :**
తెలంగాణ రాష్ట్రాభివృద్ధి, పలు కీలక ప్రాజెక్ట్ అనుమతులే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయనున్నారు. శనివారం ముంబయిలో జరిగిన ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ మనవరాలు, ఎంపీ సుప్రియా సులే కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా సాయంత్రం ఏడు గంటలకు ఢిల్లీ చేరుకున్నారు. నేడు, రేపు(22, 23 తేదిల్లో) సీఎం ఢిల్లీలోనే ఉండనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలపై కేంద్ర మంత్రులతో సీఎం మిగతా 2లో...



## తమిళనాడులో ఘోరం

**సీఫుడ్ ఫ్యాక్టరీలో గ్యాస్ లీక్ -ఏడుగురు మహిళల మృతి,**

**తొమ్మిదిమంది పరిస్థితి విషమం**

**విచారణకు సీఎం విజయ్ ఆదేశం**




**చెన్నై :**
తమిళనాడులోని సీఫుడ్ ఫ్యాక్టరీలో ఘోరం జరిగింది. తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలో ఉన్న ఒక ప్రయి వేట్ సీఫుడ్ ఎగుమతి యూనిట్‌లో ఆదివారం అమ్మోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు మహిళలు ప్రాణాలుమిగతా 2లో...




## చర్చలు షురూ

**స్విట్జర్లాండ్‌లో అమెరికా, ఇరాన్, పాక్, ఖతార్ నేతలు తుది శాంతి ఒప్పందం కోసం కసరత్తు**

**ఇరాన్ అణు కార్యక్రమం, లెబనాన్‌లో కాల్పుల విరమణ సహా అపరిష్కృతంగా ఉన్న కీలక అంశాలపై నిర్ణయం**

మధ్యప్రాచ్యంలో యుద్ధానికి శాశ్వతంగా ముగింపు పలికేందుకు ఉద్దేశించిన తుది ఒప్పందాన్ని ఖరారు చేయడానికి ఇరాన్, అమెరికా ప్రతినిధులు ఆదివారం స్విట్జర్లాండ్‌లో చర్చలు ప్రారంభించారు. ఇరాన్ అణు కార్యక్రమం, లెబనాన్‌లో కాల్పుల విరమణ సహా అపరిష్కృ తంగా ఉన్న కీలక అంశాలపై ఈ సందర్భంగా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. మిగతా 2లో...

## రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం**

**ప్రభుత్వ విజయాలను, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించడమే లక్ష్యం**

**గతంలో విడుదల చేసిన 7 శ్వేతపత్రాల తరహాలోనే ఈ నివేదికల రూపకల్పన**

**రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు ఎలా నడిపించామో స్పష్టం చేయాలని సూచన**

**అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రులకు దిశానిర్దేశం**

**అమరావతి :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్త వుతున్న సందర్భంగా, ఈ రెండేళ్లలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేసేందుకు 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు అధికారులను, మంత్రులను ఆదేశించారు.



గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఎలా అభివృద్ధి పథంలోకి నడిపించారో ఈ నివేదికల ద్వారా ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు.
మిగతా 2లో...

## తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తుంది: కెటిఆర్

**హైదరాబాద్ :**
రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ఒక మాఫియా రాజ్యం నడుస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అందినంత దోచుకో.. దొరికిన కాడికి దాచుకో అనే స్కీము నడుస్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దండుపాళ్యం బ్యాచ్‌కి రేవంత్ రెడ్డి గుంపు మేస్త్రీగా ఉన్నారని, అందుకే అటు రేవంత్ రెడ్డితో పాటు ప్రతి ఒక్క మంత్రి కాంగ్రెస్ నాయకులు అందిన కాడికి దోచుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొడుకు గుండాయిజాన్ని
మిగతా 2లో...



# యోగాతో హెల్దీ ఆంధ్ర

**మొదటిపేజీ తరువాయి**

ప్రశాంత వాతావరణంలో బాబా రామ్‌దేవ్‌తో కలిసి యోగా చేయడం ఎన్నటికీ మరువలేని అనుభూతిని ఇచ్చిందని ఈ సందర్భంగా సీఎం హర్షం వ్యక్తం చేశారు. యోగాకు అంతర్జాతీయ స్థాయిలో అపారమైన గుర్తింపు తెచ్చి, నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 190 దేశాల్లో ఈ ఉత్సవాలు నిర్వహించేలా చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మోదీ తన చొరవతో ప్రపంచానికి భారతదేశ శక్తులను చాటుతూ, దేశాన్ని అగ్రభాగాన నిలబెడుతున్నారని కొనియాడారు. సాంకేతికత, ఆధ్యాత్మికతల కలయికతోనే సమాజ భవిష్యత్తు ముడిపడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత, యోగా సాధన ద్వారానే హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ (సుఖీభవ ఏపీ) సాధ్యమవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. గతంలో విశాఖపట్నంలో 'యోగాంధ్ర-2025' పేరిట భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రధాని మోదీ సమక్షంలో గిన్నిస్ బుక్, ప్రపంచ రికార్డులను సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వచ్చే ఏడాది అంతర్జాతీయ యోగా వేడుకలను పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల కేంద్రాలలో కోటి మందికి పైగా ప్రజలు యోగా సాధన చేస్తున్నారని, ఈ సంస్కృతిని ఇంటింటికీ చేర్చి ప్రజారోగ్యాన్ని కాపాడటమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో బాబా రామ్‌దేవ్ చేసిన అమోఘమైన కృషిని ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాష్ట్రంలో యోగా కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తామని, స్టాండర్డ్ యోగా ప్రొటోకాల్స్ రూపొందించడానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఇందుకోసం 'యోగాంధ్ర' పేరిట ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను కూడా తీసుకురానున్నారు. అలాగే, రాష్ట్రంలోని స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌లను పూర్తిగా దూరంగా పెట్టాలని, రసాయన రహిత ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా అనారోగ్యాలను దరిచేరనివ్వకుండా చూసుకోవచ్చని హితవు పలికారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని (గ్రీన్ కవర్) 50 శాతానికి పెంచుతామని చెబుతూ.. రాబోయే ఆగస్టు 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మక 'సంజీవని' ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు యోగాను కూడా అందులో భాగం చేస్తామన్నారు.

## తమిళనాడులో ఘోరం

**మొదటిపేజీ తరువాయి**

కోల్పోయారు. మరో తొమ్మిదిమంది పరిస్థితి విషమంగా ఉంది. 40 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం పెరియపాళయం సమీపంలోని కన్నిగైపైర్ వద్ద ఉన్న 'సెయింట్ పీటర్స్ పాల్ సీఫుడ్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రయి వేట్ లిమిటెడ్'లో ఈ లీకేజీ జరిగింది. ఈ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో అత్యధికులు మహిళలే. అసోం, ఒడిశా, జార్ఖండ్‌లకు చెందిన సుమారు 120 మంది వలస కార్మికులు ఫ్యాక్టరీ ప్రాంగణంలోనే నివసిస్తున్నారు. ఆదివారం ఉదయం సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నుంచి అమ్మోనియా లీక్ మొదలై, వేగంగా ప్రాంగణంలోని నివాస ప్రాంతానికి వ్యాపించింది. వారాంతపు సెలవు కావడంతో తమ గదుల్లోనే ఉన్న చాలా మంది కార్మికులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడగా, కొందరికి నోరు, ముక్కు నుంచి రక్తం కారడం వంటి సమస్యలు తలెత్తాయి.



# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే గత వైసీపీ ప్రభుత్వ పాలనపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని, విద్యుత్, శాంతిభద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ వంటి అంశాలపై వాస్తవ పరిస్థితులను ఆ శ్వేతపత్రాల ద్వారా ప్రజల ముందు ఉంచారు.

ఇప్పుడు ఆ శ్వేతపత్రాలకు కొనసాగింపుగా ఈ 'ప్రోగ్రెస్ రిపోర్ట్స్' ఉండాలని సీఎం సూచించారు. వివిధ శాఖల్లో వచ్చిన మార్పులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా సంస్కరణలను సమగ్రంగా ఇందులో పొందుపరచాలన్నారు. ప్రభుత్వంపై వస్తున్న అసత్య ప్రచారాలను (ఫేక్ న్యూస్) తిప్పికొట్టేందుకు, వాస్తవాలను ప్రజల ముందు ఉంచి రాష్ట్రాన్ని ఎలా గాడిన పెట్టారో స్పష్టంగా తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నివేదికల ద్వారా రెండేళ్ల ప్రభుత్వ పనితీరును ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# ప్రశాంతంగా నీట్ రీ టెస్ట్

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలో ఆదివారం నీట్ పరీక్షను మరోసారి నిర్వహించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుంచి సాయంత్రం 5:15 గంటల వరకు ఈ పరీక్ష జరిగింది. అయితే వికలాంగ అభ్యర్థులకు సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాయడానికి అనుమతించారు. ఈ పరీక్షను ఇంగ్లీష్‌తో సహా 12 భారతీయ భాషలలో నిర్వహించారు. ఎన్టీఏ అధికారుల సమాచారం ప్రకారం 95,000కు పైగా పరీక్షా గదులలో మొత్తం 1,38,560 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని జాతీయ, రాష్ట్ర, మంత్రిత్వ శాఖల స్థాయిలో వర్చువల్‌గా పర్యవేక్షిస్తున్నామని ఎన్టీఏ అధికారులు తెలిపారు. అలాగే 51,311 జామర్‌లను అందుబాటులో ఉంచినట్టు కూడా చెప్పారు. పరీక్ష సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్రాల వద్ద డ్రోన్‌లను, అదనపు సిబ్బందిని మోహరించారు. దేశ రాజధానితో సహా అనేక రాష్ట్రాల్లో, పరీక్షా కేంద్రాల వెలుపల వేచి ఉన్న తల్లిదండ్రులు, సంరక్షకుల కోసం ఉచిత తాగునీరు, అల్పాహారం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. దేశరాజధాని ఓఖ్లాలోని ఎన్టీఏ ప్రధాన కార్యాలయం నుంచి పరీక్ష సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమీక్షించారు. "పరీక్షను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం" అని విద్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. కొంత మంది అభ్యర్థులు, అభ్యర్థుల తల్లిదండ్రులతో ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడారు. తమ సమస్యలను వారు మంత్రికి తెలియచేశారు.

## తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తుంది: కెటిఆర్

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ కనుసన్నల్లోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో 180 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని ప్రైవేట్ వారికి రాసిచ్చిన విషయాన్ని కెటిఆర్ గుర్తుచేశారు

స్వయంగా ముఖ్యమంత్రే ప్రతి ఒక్కరినీ బెదిరిస్తూ మంత్రులు పారిశ్రామికవేత్తల తలలకు తుపాకులు పెడుతూ డబ్బులు ఇస్తారా చస్తారా అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని విమర్శించారు. రెండున్నర సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో ఒక్క ఇల్లు కూడా కట్టని కాంగ్రెస్ పార్టీ వేలాది ఇండ్లను కూల్చేందుకు మాత్రం సిద్ధమవుతున్నారని ఆరోపించారు. ఉన్న సిటీని వదిలిపెట్టి సిఎం తాను కబ్జా చేసిన వేలాది ఎకరాలను కాపాడుకోవడం కోసమే ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తన భూములు చూసుకోవడానికే ఉనికిలో లేని ఫ్యూచర్ సిటీకి అప్పుడప్పుడు వెళ్లి వస్తున్నారని ఆరోపించారు. రాజేంద్రనగర్ స్థానిక ఎంఎల్‌ఎ అభివృద్ధి పేరుతో పార్టీ మారారని.. కానీ, ఈ రెండున్నర సంవత్సరాలలో చేసిన ఒక్క అభివృద్ధి పని అయినా చెప్పగలరా..? అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎంతమంది పెద్ద నేతలు పోయినా గులాబీ సైన్యం బలంగా అలాగే ఉన్నదని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కెసిఆర్‌ని తిరిగి ముఖ్యమంత్రిగా తీసుకువచ్చి గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కెటిఆర్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ పైన కార్యకర్తలకు కెటిఆర్ దిశానిర్దేశం చేశారు.

# సాయికృష్ణ కేసు.. దర్యాప్తునకు సిట్ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి**

శాంతిభద్రతల విభాగం ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) ఎం. రవి ప్రకాశ్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు.

ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో పశ్చిమ గోదావరి ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మీ, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ సభ్యులుగా ఉంటారని, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్. సుధాకర్‌ను దర్యాప్తు అధికారిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన సిబ్బందిని, సాంకేతిక, ఫోరెన్సిక్ సహకారాన్ని పోలీస్ శాఖలోని వివిధ విభాగాల నుంచి తీసుకునేందుకు సిట్‌కు పూర్తి అధికారాలు కల్పించారు.

ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ సస్పెండెడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) నాగరాజు చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అక్రమ నిర్బంధం, హత్య, సాక్ష్యాల ధ్వంసం వంటి ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేయనుంది. మృతుడు సాయికృష్ణ తల్లి గాదె విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూన్ 19న సీఐ నాగరాజుపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 127(4), 127(6), 103(1), 238 కింద కేసు నమోదు చేశారు. సింగ్ నగర్‌లోని ఆయన నివాసంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం నాగరాజును అరెస్ట్ చేసే అవకాశం ఉంది.

### అసలేం జరిగింది?

విచారణ పేరుతో మే 9న తన కుమారుడిని పోలీసులు తీసుకెళ్లారని, అప్పటి నుంచి అతను తిరిగి రాలేదని తల్లి విజయలక్ష్మి ఆరోపిస్తున్నారు. కస్టడీలో చిత్రహింసలకు గురి చేసి, కొట్టి చంపేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా, జూన్ 15న సాయి కృష్ణను కోర్టులో హాజరుపరచాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు విఫలం కావడంతో గడువును జూన్ 29కి పొడిగించింది.

ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూన్ 17న సీనియర్ ఐపీఎస్ అధికారితో దర్యాప్తునకు ఆదేశించడమే కాకుండా సీఐ నాగరాజును తక్షణమే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దర్యాప్తు బృందాలు ఇప్పటికే విజయలక్ష్మి, ఇతరుల వాంగ్మూలాలను నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీని, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించాయి. సాయికృష్ణను చంపి దహనం చేశారని తల్లి ఆరోపించిన నేపథ్యంలో కృష్ణలంకలోని శ్మశానవాటికలో మే 23 నుంచి 26 మధ్య దహనం చేసిన అనాథ శవాల రికార్డులను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. మరోవైపు మే 1 నుంచి జూన్ 1 వరకు కృష్ణలంక పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని, సాయి కృష్ణ, అతని తల్లి మొబైల్ ఫోన్ల కాల్ డేటా రికార్డులను భద్రపరచాలని న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది.

# రేవంత్ ఢిల్లీ టూర్

**మొదటిపేజీ తరువాయి**

వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగాడ కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, ప్రహ్లాద్ జోషి, అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్, పీయూష్ గోయల్, ఇతర మంత్రుల అపాయింట్మెంట్ కోరినట్టు సమాచారం.రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ

ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాత్ సింగ్‌తో సీఎం భేటీ కానున్నట్టు తెలిసింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ నది సుందరీకరణ, పునరుజ్జీవన ప్రాజెక్ట్ అభివృద్ధి పనులకు కేంద్ర రక్షణ శాఖ సానుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించడానికి కావాల్సిన 'గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' కోసం 83 ఎకరాల భూము లు ఇవ్వడానికి రక్షణ శాఖ అంగీకారం తెలిపింది. గోల్కొండ ఆర్టిలరీ పరిధి లోని రూ. 533 కోట్ల విలువైన భూములు బదలాయింపునకు ఆమోదం తెలిపిం ది. ఈ నేపథ్యంలో ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సీఎం కృతజ్ఞతలు తెలపనున్నారు. అలాగే సికింద్రాబాద్ ఫ్లైఓవర్ నిర్మాణాలకు కంటోన్మెంట్ భూముల అప్పగింత, సైనిక్ స్కూల్, ఇతర రక్షణ భూముల బదలాయింపు అంశాలపై మరోసారి విజ్ఞప్తి చేయనున్నట్టు సమాచారం. రైతు సమస్యలపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో చర్చలు అభివృద్ధితో పాటు రైతులు ఎదుర్కొంటోన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. ముఖ్యంగా పారా బాయిల్డ్ బియ్యం, ధాన్యం ఉత్పత్తి, బకాయిల విడుదల అంశంపై కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి భేటీ కానున్నట్టు సమాచారం. గత పర్యటనలో భాగంగా పారాబాయిల్డ్ బియ్యాన్ని సేకరించాలని సీఎం కోరారు. అలాగే ఈసారి భారీ దిగుబడి నేపథ్యంలో అంచనాకు మించిన సేకరణ, రాష్ట్రం లో బియ్యం సేకరణలో కలుగుతోన్న ఇబ్బందులపై చర్చించనున్నారు. దీంతో పాటు పాఠశాలలు, హాస్టళ్లు, ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ (ఎఫ్ఆర్‌కే) పంపిణీని పునరుద్ధరించాలని కోరనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

### రైల్వే మంత్రితో భేటీ..

వీటితో పాటు హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశ విస్తరణ, దానికి సంబంధించిన నిధుల సమీకరణపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. మెట్రో ప్రాజెక్టు కోసం ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) నుంచి రుణం పొందే అంశంపై చర్చించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అపాయింట్మెంట్ కోరినట్టు తెలిసింది. ఈ భేటీలోడ మెట్రో రైల్ ప్రాజెక్ట్ పురోగతికి సహకరించాలని కోరనున్నారు. అయితేడ కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఈ నెల 22 లేదా 23వ తేదీల్లో ఢిల్లీలో ఉంటాననీ.. రైల్వే మంత్రితో సమయం ఖరారు చేయిస్తే, ఇద్దరం కలిసి వెళ్లి తెలంగాణకు అత్యంత కీలకమైన ఈ అంశాలపై చర్చిద్దామని లేఖలో స్పష్టం చేశారు. మెట్రో రైల్ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని కోరుతూ ఈ నెల 18నే అన్ని వివరాలతో కూడిన లేఖను పంపినట్టు సీఎం గుర్తుచేశారు. కాగాడ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని ఒప్పంద పత్రాలు, అనుబంధ డాక్యుమెంట్లు, వాస్తవ రికార్డులతో ఢిల్లీలో ఉండాలని సీఎం అధికారులను ఆదేశించినట్టు సమాచారం. అలాగే కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అపాయింట్‌మెంట్‌ను సీఎంఒ కోరినట్టు తెలిసింది. జహీరాబాద్ ఇండస్ట్రియల్, వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్, హైదరాబాద్‌విజయవాడ పారిశ్రామిక కారిడార్, ఇతర అంశాలపై చర్చించనున్నట్టు సమాచారం. వీరితో పాటు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర మంత్రుల సమయం కోరినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

# శారీరక ఫ్లెక్సిబిలిటీ మన లక్ష్యం కావాలి

**మొదటిపేజీ తరువాయి**

వేలాది మంది ఉత్సాహవంతులైన ప్రతినిధులు, సాధారణ ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక నినాదంతో (థీమ్) నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా శారీరక చలనశీలత, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రధాని నొక్కిచెప్పారు. రెడ్ రోడ్‌పై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదిక నుంచి మోదీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. యోగా అనేది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని అనుసంధానించే ఒక గొప్ప సామూహిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. "మనం 20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే 40 ఏళ్ల వయసు వచ్చేసరికి మరింత శారీరక ఫ్లెక్సిబిలిటీని సాధించడమే మన లక్ష్యం కావాలి" అని పిలుపునిచ్చారు. కోల్‌కతా నగరం ఈ ప్రధాన జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో, నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకల సన్నాహకంగా నగరంలో ముందస్తుగా 'దౌడ్ సే ధ్యాన్' (పరుగు నుండి ధ్యానం వైపు) మారథాన్, డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా గంగానదిపై 500 పడవల్లో ఒకేసారి యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సహా పలువురు ఉన్నతాధికారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని యోగా విశిష్టతను చాటారు. భారతదేశం ప్రతిపాదించిన ఈ యోగా సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్, భౌతిక రూపాల్లో విస్తరించింది. విదేశాల్లోని దాదాపు 210 భారతీయ దౌత్య కార్యాలయాల సమన్వయంతో అంతర్జాతీయంగా 2,500కి

# చర్చలు షురూ

**మొదటిపేజీ తరువాయి**

చర్చలలో పాల్గొనేందుకు అమెరికా ఉపాధ్యక్షు డు జేడీ వాన్స్ ఇప్పటికే స్విట్జర్లాండ్ చేరుకున్నారు. తెల్లవారుజామున ఎమ్మెన్ వైమానిక స్థావరంలో సతీమణి ఉషా వాన్స్‌తో కలిసి దిగిన ఆయన సాయుధ గార్డులు పహరా కాస్తున్న అనేక చెక్ పాయింట్లు, పచ్చని కొండలను దాటుకుంటూ ఓ ఇరుకైన రహదారి మీదుగా రిసార్టుకు చేరుకున్నారు. బర్గెన్‌స్టాక్ పట్టణం లోని విలాసవంత మైన హోటల్ కాంప్లెక్స్‌లో చర్చలు జరుగుతున్నా యి. వాన్స్‌తో పాటు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ కూడా చర్చలలో భాగస్వాములవుతున్నారు. తొలి విడత చర్చలకు మధ్యవర్తిత్వం వహించిన పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక దళాల ప్రధానాధికారి అశిమ్ మునీర్ కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు. 'ఇస్లామా బాద్ ఎంఓయూ' అమలుపై జరిగే ఉన్నత స్థాయి చర్చలలో వీరు కూడా పాల్గొంటారని పాక్ ప్రధాని కార్యాలయం సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలిపింది. ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ బిన్ జాసిమ్ అల్ థానీ కూడా చర్చలలో పాల్గొనే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. చర్చలలో ఇరాన్ బృందానికి పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘలీబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నేతృత్వం వహిస్తుండగా సీయర్ సెక్యూరిటీ, సెంట్రల్ బ్యాంక్, చమురు అధికారులు సభ్యులుగా ఉన్నారు.

**ఎంఓయూలోని మరిన్ని విషయాలను బయటపెట్టిన పెజెష్కియాన్**

అమెరికాతో కుదుర్చుకున్న ఎంఓయూలో ఉన్న మరికొన్ని అంశాలను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ బయటపెట్టా రు. ఆయన అందించిన వివరాల ప్రకారం స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులలో ఆరు బిలియన్ డాలర్లు ఖతార్ వద్ద ఉన్నాయి. ఎంఓయూ ప్రకారం ఇప్పుడు అవి ఇరాన్ కు తిరిగి వస్తాయి. 'ఎంఓయూలో నిబంధనలన్నీ మాకు అనుకూలంగా ఉన్నాయి. చర్చలు, సంప్రదింపులలో మేము సాధించినవి త్వరలోనే తెలుస్తాయి' అని పెజెష్కియాన్‌ను ఉటంకిస్తూ తస్నీమ్ వార్తా సంస్థ తెలియజేసింది. గతంలో అమెరికా వేటినైతే నిషేధించిందో ఇప్పుడు వాటినే ఇరాన్ ప్రజల హక్కు లుగా ప్రకటించిందని ఆయన చెప్పారు. స్విట్జర్లాండ్ చర్చలపై అసంతృప్తి వ్యక్తం చేసే వ్యక్తి ఎవరైనా ఉంటే ఆయన ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూయేనని వ్యాఖ్యాంచారు. 'మా వద్ద అణుబాంబు ఉండకూడదన్నది అమెరికా ప్రధాన ఉద్దేశం. మాకు అణుబాంబు వద్దని అమరుడైన మా సుప్రీం నేత పదే పదే చెప్పారు. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా చెప్పాలని అమెరికా అడిగింది. మేము అలాగే రాసి ఇచ్చాం' అని అన్నారు. కాగా ఎంఓయూలోః 14 పాయింట్లలో మొదటి దానినే అమెరికా అమలు చేయలేకపోతోందని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ సలహాదారు మహమ్మద్ మఖ్బర్ ఎద్దేవా చేశారు. లెబనాన్‌లో దాడులు సహా అన్ని రకాల సైఃక చర్యలు ఆగిపోతాయని ఎంఓయూలో అమెరికా హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఒప్పందం కేవలం కాగితాలకే పరిమితమైనంత కాలం మధ్యప్రాచ్య చమురు సరఫరాలు నిలిచిపోతాయని స్పష్టం చేశారు. ఎంఓయూలో ఇచ్చిన హామీల అమలుకు పట్టుబడతామని ఇస్మాయిల్ బాఖై చెప్పారు.

**హోర్ముజ్‌పై భిన్న వాదనలు**

తుది విడత చర్చలు జరిపేందుకు వీలుగా కాల్పుల విరమణను ఇరాన్, అమెరికా దేశాలు మరో 60 రోజులు పొడిగించిన విషయం తెలిసిందే. లెబనాన్‌లో ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ హోర్ముజ్ జలసంధిని మరోసారి మూసివేస్తున్నామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇప్పటికే ప్రకటించింది. అయితే హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల రాకపోకలు యథావిధిగా కొనసాగుతున్నాయని, శనివారం యాభై ఐదు నౌకలు హోర్ముజ్ మీదుగా ప్రయాణించాయని అమెరికా సెంట్రల్ కమాండ్ చెప్పింది. ఈ నౌకలలో 17 మిలియన్ బ్యారల్స్ చమురు అంతర్జాతీయ మార్కెట్లకు రవాణా అవుతోంది.

**లెబనాన్‌లో కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు**

ఓ వైపు ఇరాన్, అమెరికా, పాకిస్తాన్, ఖతార్ నేతలు స్విట్జర్లాండ్‌లో చర్చలు ప్రారంభించగా మరోవైపు దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ సేనలు బాంబు దాడులు కొనసాగించాయి. ఇజ్రాయిల్ వైపు నుంచి అనేక డ్రోన్లు లెబనాన్‌లోని లక్ష్యాల వైపు దూసుకొచ్చాయి. ఇజ్రాయిల్ దాడుల కారణంగా గత రెండు రోజులలో అనేక మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడులలో 16 మంది చనిపోగా 12 మంది గాయపడ్డారు. టైర్ జిల్లాలోని బరిష్ గ్రామంపై జరిగిన దాడిలో ఒకే కఃటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. అలాగే పశ్చిమ బెక్కా వ్యాలీలోని సొహ్మార్‌లో ఓ ఇంటిపై జరిగిన దాడిలో అందులో నివసిస్తున్న నలుగురు మరణించగా ఒకరు గాయపడ్డారు. సిడన్ జిల్లాలోని ఖానారిట్‌పై జరిగిన దాడిలో ఏడుగురు చనిపోగా 13 మంది గాయపడ్డారు. శుక్రవారం వివిధ ప్రాంతాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడులలో 83 మంది మరణించగా 141 మంది గాయపడ్డారని లెబనాన్ ప్రజారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**డీల్ కుదరకపోతే (హోర్ముజ్‌లో సుంకాలు విధిస్తాం : ట్రంప్**

అరవై రోజుల కాల్పుల విరమణ గడువు ముగిసే లోగా ఇరాన్‌తో తుది ఒప్పందం జరగకపోతే హోర్ముజ్ జలసంధిలో ప్రయాణించే నౌకలపై టోల్స్ (సుంకాలు) విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. 'కాల్పుల విరమణ అమలులో ఉన్నంత కాలం సుంకాలు ఉండవు. వాటిని విధించేది మేమే. మేము ఆ పని చేసే వరకూ అవి ఉండవు. ఒప్పందం కుదరని పక్షంలో మాత్రం మధ్యప్రాచ్య దేశాలకు అందించిన సేవల నిమిత్తంఃగత, ప్రస్తుత, భవిష్యత్ ఖర్చుల భర్తీ కోసంఃఅమెరికా స్వయంగా సుంకాలు విధిస్తుంది' అని ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో తెలిపారు.

**చర్చల ఎజెండాపై ఇరాన్ ఏమంది?**

ఇజ్రాయిల్-హిజ్బుల్లా మధ్య లెబనాన్‌లో జరుగుతున్న ఘర్షణలు ఈ చర్చల ఎజెండాలో అగ్ర స్థానంలో ఉంటాయని ఇరాన్ తెలియజేసింది. ఇచ్చిన హామీలన్నింటినీ ఇజ్రాయిల్ ప్రభుత్వం ఉల్లంఘిస్తూనే ఉన్నదని, కాబట్టి చర్చలలో అదే ప్రధానాంశం అవుతుందని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బాఖై చెప్పారు. స్తంభింపజేసిన ఆస్తులను ఇరాన్ కు అందుబాటులోకి తేవడం, ఇరాన్ చమురు అమ్మకాలకు అవసరమైన లైసెన్సులు జారీ చేయడం కూడా చర్చల ఎజెండాలో ఉన్నాయని వివరించారు. కాగా కాల్పుల విరమణ కొనసాగుతుందన్న నమ్మకం ఉన్నదని స్విట్జర్లాండ్ బయలుదేరి వెళ్లడానికి ముందు వాన్స్ చెప్పారు. హోర్ముజ్‌ను ఇరాన్ మూసివేసిందని చెప్పడానికి ఆధారాలేవీ లేవని ఆయన అన్నారు

# ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ మోసం కేసును ఛేదించిన సైబర్ క్రైమ్ పోలీసులు

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :**
ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ మోసం కేసును సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు విజయవంతంగా ఛేదించి ఈ కేసులో ప్రమేయం ఉన్న ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దర్యాప్తు సందర్భంగా మోసపూరిత సొమ్ము తరలింపులో ఉపయోగించిన మ్యూల్ బ్యాంక్ ఖాతాలను గుర్తించి, గణనీయమైన మొత్తాన్ని రికవరీ చేయడంతో పాటు నగదు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.బాధితుడు శ్రీకాంత్ రెడ్డి ఏ సురేష్ రెడ్డిని "ఎలేరా క్యాపిటల్ డెస్క్ పేరుతో నిర్వహిస్తున్న నకిలీ ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లో పెట్టుబడులు పెట్టేలా నిందితులు ప్రలోభపెట్టారు. వాట్సాప్ గ్రూపులు , ఇతర ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించి పెట్టుబడులు పెట్టించారు.బాధితుడు తొలుత రూ.46 లక్షలు పెట్టుబడి పెట్టగా, ట్రేడింగ్ ఖాతాలో రూ.2,04,54,000/- లాభం వచ్చినట్లు నకిలీగా చూపించారు. ఆ మొత్తాన్ని ఉపసంహరించుకునేందుకు ప్రయత్నించినప్పుడు ట్యాక్స్, సెక్యూరిటీ డిపాజిట్, ప్రాసెసింగ్ ఫీజు , ఇతర చార్జీల పేర్లతో మరింత డబ్బు చెల్లించాలని నిందితులు కోరారు. ఈ విధంగా వివిధ ట్యాక్సులు , ఛార్జీల పేరుతో మరో రూ.49 లక్షలు వసూలు చేసి, మొత్తంగా బాధితుడి నుండి రూ.95 లక్షలు కాజేశారు.డబ్బు ఉపసంహరణ జరగకపోవడంతో తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, బ్యాంకింగ్ లావాదేవీలు , మనీ ట్రైల్‌ను విశ్లేషించి మోసపూరిత సొమ్ము ప్రవాహాన్ని గుర్తించారు. దర్యాప్తులో నేరగాళ్లు మోసపూరిత సొమ్మును 45 లేయర్ బ్యాంక్ ఖాతాల ద్వారా తరలించినట్లు వెలుగులోకి వచ్చింది.ప్రత్యేక పోలీసు బృందాలు విశాఖపట్నంలోని గాజువాక ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహించి ఈ కేసులో ప్రమేయం ఉన్న ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశాయి.అకౌంట్ సప్లయర్ కమ్ క్యాష్ సప్లయర్ రపర్తి గౌతమ్, క్యాష్ రిసీవర్ సేనాపతి పెంటయ్య, అకౌంట్ సప్లయర్ బొడాల సాయి కుమార్ , అకౌంట్ సప్లయర్ మురపాకల కుమార్, అకౌంట్ హోల్డర్ విజ్జిపు సత్యనారాయణ,



క్యాష్ సప్లయర్ మంత్రి సాయి కుమార్ , అకౌంట్ హోల్డర్ ఊట నారాయణ దర్యాప్తులో బొడాల సాయి కుమార్ మోసపూరిత సొమ్మును నగదు రూపంలో సేకరించి రపర్తి గౌతమ్ కు అందజేసినట్లు, అనంతరం రపర్తి గౌతమ్ ఆ నగదును సేనాపతి పెంటయ్య కు అందించినట్లు తేలింది. మంత్రి సాయి కుమార్ నగదు రవాణా , పంపిణీలో కీలకంగా వ్యవహరించినట్లు గుర్తించారు. ఇతర నిందితులు మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సమకూర్చడం, ఖాతాదారులను ఏర్పాటు చేయడం , మనీలాండరింగ్ కార్యకలాపాలకు సహకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని అతని నుంచి రూ.26,57,500/- నగదు , రూ.12 లక్షల విలువైన బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్, కోర్టు ద్వారా రూ.9 లక్షల రీఫండ్ ఆర్డర్లు పొందారు., నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు , ఇతర డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు ఛేదనలో ఇన్‌స్పెక్టర్ మధు అత్యంత కీలక పాత్ర పోషించారు. డిజిటల్ ఆధారాలను సేకరించడం, మనీ ట్రైల్‌ను శాస్త్రీయంగా విశ్లేషించడం, నిధుల ప్రవాహాన్ని స్థాపించడం మరియు నిందితుల పాత్రను నిర్ధారించడంలో ఆయన విశేష కృషి చేశారు.ఎస్ఐ శ్రీనివాస్ వారి బృందం ఆపరేషన్ సమయంలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించి నిందితుల అరెస్టు, నగదు రికవరీ మరియు ఇతర ఆధారాల స్వాధీనంలో సమర్థవంతంగా పనిచేశారు.ఈ కేసును పర్యవేక్షించిన ఏసీపీ రవీందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో దర్యాప్తు విజయవంతంగా పూర్తయింది. కేసు ఛేదనలో విశేష కృషి చేసిన ఇన్‌స్పెక్టర్ మధు, ఎస్ఐ శ్రీనివాస్ , వారి బృందాన్ని, అలాగే కేసును సమర్థవంతంగా పర్యవేక్షించిన ఏసీపీ రవీందర్ రెడ్డిని డీసీపీ సైబర్ క్రైమ్ టి. సాయి మనోహర్ అభినందించారు.

# గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష



**హైదరాబాద్, జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను తిరస్కరించిన ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర కమిటీ చైర్మన్ సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ దిక్షలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ చైర్మన్ సునీల్ తన్వార్, జాతీయ కన్వీనర్ కాశిపాక రాజేష్, ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఎంఎల్సీ బలమూరి వెంకట్, వివిధ కార్పొరేషన్ చైర్మెన్లు, టీపీసీసీ రాష్ట్ర కమిటీ బాద్యులు తో పాటుగా అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :**
రోడ్డు భద్రతను నిర్ధారించడానికి , ప్రమాదాల నివారణకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రెండు రోజుల పాటు మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో భాగంగా మొత్తం (395) మంది వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో (331) మంది ద్విచక్ర వాహనదారులు (16) మంది, త్రీ-వీలర్ ఆటో డ్రైవర్లు (46) మంది , ఫోర్-వీలర్ కార్ డ్రైవర్లు , ఇతర వాహనదారులు (02) మంది ఉన్నారు. బీఏసీ కౌంట్ రక్తంలో ఆల్కహాల్ శాతం 30 -- 50 బీఏసీ77 శాతం, 51 -- 100 బీఏసీ167 శాతం, 101 - 150 బీఏసీ 81శాతం, 151 - 200 బీఏసీ 37 శాతం, 201 250 బీఏసీ 16 శాతం, 251 -- 300 బీఏసీ 8 శాతం, 300 అంతకంటే ఎక్కువ9 శాతం, మొత్తం 395 మద్యం సేవించి వాహనాలు నడిపే నిబంధనల ఉల్లంఘనలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని ఈ ప్రత్యేక డ్రైవ్ మున్ముందు కూడా నిరంతరాయంగా కొన సాగుతుందని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ స్పష్టం తేలిపారు. వాహనదారులు, నగర ప్రయాణికులందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించవలసిందిగా కోరారు.

# ఒత్తిడిని అధిగమించడానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధన









**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :**
విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని సీఎంఎస్‌జీ జి. చక్రవర్తి పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూసఫ్‌గూడలోని పీఈటి పరేడ్ మైదానంలో ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిప్లాయ్‌మెంట్ ఎస్పీ సయ్యద్ బాషా ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రతా విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎంఎస్‌జీ జి. చక్రవర్తి హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ వాసుదేవ రెడ్డి స్వయంగా ముందుండి ఉమ్మడి యోగా ప్రోటోకాల్ ప్రకారం వివిధ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యాన ప్రక్రియలను సిబ్బందితో నిర్వహింపజేశారు. శరీర దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగించే యోగా సాధనను క్రమం తప్పకుండా కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి సీఎంఎస్‌జీ జి. చక్రవర్తి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక బాధ్యతలు నిర్వర్తించే సెక్యూరిటీ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుందని,. నిత్య యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, క్లిష్ట పరిస్థితుల్లో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం మెరుగుపడుతుందని అన్నారు.యోగాసనాల ద్వారా శరీరానికి కఠినమైన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు తోడ్పడుతుందని, శారీరక దృఢత్వం, ఏకాగ్రత, సహనం, అప్రమత్తత పెంపొందుతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రాణాయామం సాధన ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉండటంతో పాటు ఏకాగ్రత పెరిగి, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు దోహదపడుతుందని వివరించారు.కార్యక్రమ నిర్వాహకులు, డిప్లాయ్‌మెంట్ ఎస్పీ సయ్యద్ బాషా మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన జీవనశైలితో పాటు విధి నిర్వహణలో సమర్థతను పెంపొందించుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
కార్యక్రమం ముగింపులో ఆర్ఐ అడ్మిన్ శ్రీధర్ రెడ్డి వందన సమర్పణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎంఎస్‌జీ జి. చక్రవర్తి కి, పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించిన ఎస్పీ సయ్యద్ బాషా కి, యోగాసనాలను నిర్వహించిన అడిషనల్ ఎస్పీ వాసుదేవ రెడ్డి కి, అలాగే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, సిబ్బంది అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ యోగా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సమతుల్యత, ఏకాగ్రత, విధి నిర్వహణలో నైపుణ్యం పెంపొందించుకోవచ్చనే సందేశాన్ని ఈ సందర్భంగా అధికారులు సిబ్బందికి తెలియజేశారు.

# మల్కాజ్ గిరి పోలీసుల సేవలు ప్రశంసనీయం

**- నీట్ విద్యార్థిని సకాలంలో 5 నిమిషాల్లోనే పరీక్షా కేంద్రం కు చేర్పించిన మల్కాజ్ గిరి పోలీసులు....**




**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :**
రాష్ట్ర వ్యాప్తంగా నీట్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. అయితే టోలీచౌకీకి చెందిన హాసన్ హష్మీ అనే విద్యార్థి తనకు కేటాయించిన బొల్లారం కేవీ పరీక్షా కేంద్రంకు కాకుండా, తిరుమలగిరి కేవీ పరీక్షా కేంద్రంకు తండ్రితో కలసి వెళ్ళాడు. అయితే అక్కడికి వెళ్లగా తిరుమలగిరి కేవీ పరీక్షా కేంద్రం కాదు, బొల్లారం కేవీ పరీక్షా కేంద్రంకు వెళ్ళాలనీ అక్కడి సిబ్బంది సూచించారు. అయితే అప్పటికే మధ్యానం 1.20 అవుతుంది. పరీక్షా కేంద్రంలోకి 1.30 వరకు అనుమతి ఉంది.. కేవలం 10 నిమిషాల సమయం ఉంది... 1.30 పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండడంతో విద్యార్థి తండ్రి ఆందోళనకు గురయ్యాడు... విషయం తెలుసుకున్న బొల్లారం ఎసిపి రమేష్ కుమార్ వెంటనే పోలీస్ వాహనంలో బొల్లారం కేవీ పరీక్ష కేంద్రంకు తీసుకుని వచ్చారు. రాష్ట్రపతి నిలయం గేట్ తెరిపించి కేవలం 5 నిమిషాల్లోనే( 1.25 కి ) నీట్ విద్యార్థిని సకాలంలో పరీక్షా కేంద్రం కు తీసుకువచ్చారు. విద్యార్థిని సకాలంలో పరీక్షా కేంద్రం కు చేరడంతో అక్కడ ఉన్న మిగతా విద్యార్థి తల్లిదండ్రులు మల్కాజ్ గిరి పోలీసుల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. సంతోషం వ్యక్తం చేశారు. ఎసిపితోపాటు ఎస్. ఐ. నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ హేమంత్ కుమార్ ను ప్రశంసించారు..

# గుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పోందుతూ మృతి

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :**
గుర్తుతెలియని వృద్ధుడు (70) చికిత్స పోందుతూ మృతి చెందిన సంఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఏప్రిల్ 9న ఫతేనగర్ ఫ్లైఓవర్ రోడ్డు పక్కన కదలలేని స్థితిలో పడుకొని ఉండగా డయల్ 100 కాల్ ద్వారా సనత్ నగర్ పోలీస్ వారికి సమాచారం రాగ పోలీస్ వారు అక్కడికి చేరుకొని అట్టే వ్యక్తిని 108 అంబులెన్స్ లో గాంధీ హాస్పిటల్ కి తరలించారు. అట్టి వ్యక్తి చికిత్స పొందుతూ మరణించినాడని డ్యూటీ డాక్టర్లు తెలిపారు. ఇట్టి వ్యక్తి యొక్క ఆచూకీ గురించి ఎంక్వైయిరీ చేయగా ఎలాంటి సమాచారం దొరకలేదు. కావున ఇట్టి వ్యక్తి ఎవరికైనా తెలిసినచో సనత్ నగర్ పోలీస్ స్టేషన్ నెంబర్: 8712680289 కి కాల్ చేయగలరు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రతిభ చాటిన ఆర్బిట్ ఈ-టెక్నో విద్యార్థులు



**హసన్ పర్తి జూన్ 21 )**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన యోగా ఉత్సవ కార్యక్రమంలో ఆర్బిట్ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ విధానాలు,మానసిక ప్రశాంతతకు తోడ్పడే యోగా సాధనలను ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు.యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందనే సందేశాన్ని విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా చక్కగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ విద్యార్థులు ప్రత్యేక ఫోటో సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా ప్రాధాన్యతను యువతలో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత,కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్, పోలీస్ అధికారులు, ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 797 కేసుల పరిష్కారం

**- నర్సంపేట కోర్టు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి యూసఫ్...**









**నర్సంపేట.**
నర్సంపేట మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.లీగల్ సర్వీస్ అథారిటీ, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి యూసఫ్ ఆధ్వర్యంలో రాజీ కుదుర్చుకున్న ఇరువర్గాలకు సంబంధించిన పలు కేసులను జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గిరిధర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రంగనాథ స్వామి లు పాల్గొన్నారు. రాజీమార్గమే, రాజమార్గం... లోక్ అదాలత్ అని క్షణికావేశానికి చేసిన తప్పులకు సంవత్సరాల తరబడి కోర్టులో చుట్టూ తిరగకుండా రాజీపడి ప్రశాంత జీవనం గడపాలని జడ్జి అన్నారు.మన నర్సంపేటలో బెస్ట్ జ్యుడీషియల్ ఆఫీసర్స్ స్పీడ్ జస్టిస్ అందించడానికి సిద్ధంగా ఉన్నారని కారో సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోర్టుకి వచ్చిన ప్రతి అర్జీదారికి న్యాయం అందించాలని స్ఫూర్తి కలిగి ఉన్న మన న్యాయమూర్తులు ఉన్నారని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు అన్ని పొజిషన్ ఫెయిల్యూర్ కింద కేసులు క్లోజ్ చేసే న్యాయమూర్తులు కలరు.మెయింటెనెన్స్ కేసులలో స్పీడ్ అందించే కోర్టుకు వచ్చే ఆడపడుచులకి గ్రాంటింగ్ జస్టిస్ ప్రాసిక్యూషన్ ఫెయిల్యూర్ 12 ది లోక్ అదాలత్ సక్సెస్ చేయడంలో పూర్తి సహకారం అందించిన అడ్వకేట్స్, పోలీస్ ఆఫీసర్స్ సిబ్బంది అందరూ సహకరించారని వారు అన్నారు.ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో సీనియర్ పి.పి రవి కిరణ్, ఆర్టిఐ సీనియర్ న్యాయవాది రహీముద్దీన్, లోక్ అదాలత్ మెంబర్ ఠాకూర్ సునీత, దొంతి సాంబయ్య, అడ్వకేట్స్ కోర్టు స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన విశ్వకర్మ మను మయ సంఘం



**హుజురాబాద్, జూన్ 21. :**విశ్వకర్మ మను మయ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాడికొండ శ్రీనివాస్, మహాత్మా జ్యోతిబా పూలే సంఘం అధ్యక్షుడు చల్లూరి రఘుచారి, బాణాల సత్యనారాయణ, వీరన్న, రాంపల్లి శ్రీనివాస్, రావుల వేణు, చందుపట్ల జనార్దన్, వేల్పుల రత్నం, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఆడెపు సురేందర్, తాళ్లపల్లి రమేష్, కొలిపాక సమ్మయ్య, ముషం సంగీత గణేష్, పోరెడ్డి దయాకర్ రెడ్డి తదితర ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లూరి రఘుచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. అనంతుల కాంప్లెక్స్ పక్కన ఉన్న చౌరస్తాను అధికారికంగా ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా గా ప్రకటించి అక్కడ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కేబీఆర్ పార్కు చుట్టూ వన్‌వే 'ట్రయల్ రన్'









**క్షేత్రస్థాయిలో పరిశీలించిన నగర సీపీ సజ్జనర్**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :** . ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే 'ట్రయల్ రన్' కార్యక్రమమని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ ఒ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ) ప్రాజెక్టు నిర్మాణ పనుల నేపథ్యంలో బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పరిధిలోని కేబీఆర్ పార్కు చుట్టూ ఆదివారం హైదరాబాద్ ట్రాఫిక్ విభాగం రెండో వన్‌వే ట్రయల్ రన్ చేపట్టింది. ఇక్కడ జరుగుతున్న స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ పనులను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ ట్రయల్ రన్‌ను నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డెవిస్, డీసీపీ కాజల్, జూబ్లీహిల్స్ జోన్ డీసీపీ రమణా రెడ్డి, తదితర అధికారులతో కలిసి కేబీఆర్ పార్కు మెయిన్ గేట్, బసవతారకం ఆసుపత్రి, అగ్రసేన్ జంక్షన్, ఫిలింనగర్, రోడ్ నంబరు 45 మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు గల ప్రధాన కూడళ్లను సందర్శించి, వాహనాల రాకపోకలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, మాట్లాడుతూ భవిష్యత్తులో పెరగనున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ ట్రయల్ రన్ చేపట్టినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. గతంలో ఏప్రిల్ 5వ తేదీ (ఆదివారం) రెండు గంటల పాటు మొదటి ట్రయల్ రన్ నిర్వహించినట్లు గుర్తుచేశారు. అప్పుడు గమనించిన లోపాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఆ అనుభవంతోనే ఇప్పుడు రెండో వన్‌వే ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ట్రయల్ రన్ ఆదివారం రాత్రి 8 గంటల వరకే కొనసాగుతుందని సీపీ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నుంచి వాహనాల రాకపోకలు యథావిధిగా సాగుతాయన్నారు. ట్రయల్ రన్ సమయంలో తలెత్తే ఇబ్బందులపై నిరంతరం అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించారు. కేబీఆర్ పార్కు పరిసరాల్లో సుమారు 7 ఫ్లైఓవర్లు, 7 అండర్‌పాస్‌లు రాబోతున్నాయని సీపీ వివరించారు. ఈ సరికొత్త వన్‌వే విధానం వల్ల ప్రయాణ దూరం స్వల్పంగా పెరుగుతుందన్నారు. అయితే, ఎక్కడా ట్రాఫిక్ జామ్‌లు లేకుండా సాఫీగా ప్రయాణించవచ్చని చెప్పారు. వాహనదారులు రోడ్లపై అకస్మాత్తుగా లేన్లు మార్చడం వల్ల కొంత గందరగోళం ఏర్పడుతోందన్నారు. అందువల్ల పోలీసులు జారీ చేసే అడ్వైజరీలు, సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించాలని కోరారు.రోడ్లపై పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను త్వరగా ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మార్గంలో ఉన్న ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటున్నామన్నారు. అంబులెన్సుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ట్రయల్ రన్ సమయంలో వాహనాలు లేన్లు మారే చోట కొన్ని ఇబ్బందులు ఎదురైనట్లు గుర్తించామని ట్రాఫిక్ జాయింట్ సీపీ శ్రీ జోయల్ డెవిస్, ఐపీఎస్ తెలిపారు. ఈ విధానాన్ని శాశ్వతంగా అమలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. వాహనాలు సులభంగా లేన్లు మారడానికి వీలుగా చెక్‌పోస్టు – కేబీఆర్ పార్కు మధ్య 150 మీటర్ల 'ఇంటర్ చేంజ్' స్థలాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పాదచారులు సురక్షితంగా రోడ్డు దాటేందుకు చెక్‌పోస్టు, కేబీఆర్ పార్కు వద్ద పెడెస్ట్రియన్ సిగ్నళ్ల ఏర్పాటుపై నిపుణులతో అధ్యయనం చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా ఈ జంక్షన్లలో ట్రాఫిక్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. పూర్తి స్థాయిలో సమాచారం సేకరించిన తర్వాతే ఇక్కడ శాశ్వత మార్పులు చేపడతామని స్పష్టం చేశారు. నగర ప్రగతికి, సాఫీ ప్రయాణానికి ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# యోగా అనేది భారతీయ నాగరికత ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వం















**- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్**

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :**
యోగా అనేది భారతీయ నాగరికత ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆదివారం సైబరాబాద్ సీపీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. " యోగ ఫర్ వెల్‌నెస్, రెడీనెస్ ఒ రెసిలియన్స్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు సుమారు 250 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని యోగా సాధన చేశారు.అనంతరం సీపీతో పాటు అధికారులు, సిబ్బంది యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలు సమర్థవంతంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. పోలీసు విధుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా అత్యంత ముఖ్యమని సీపీ తెలిపారు ప్రతి పోలీసు అధికారి ఆరోగ్యవంతమైన శరీరం, ఏకాగ్రత కలిగిన మనస్సును పెంపొందించుకోవాలని సూచించారు. యోగా ద్వారా మానసిక బలం పెరిగి, ప్రశాంతమైన మనస్సుతో స్పష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని పేర్కొన్నారు.శ్వాసపై ధ్యాస కేంద్రీకరించడం ద్వారా మనస్సు ప్రశాంతంగా మారి, ఒత్తిడిని అధిగమించే శక్తి లభిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగా, ప్రాణాయామం, ధ్యానం (మెడిటేషన్) కోసం కేటాయించాలని సూచించారు. పోలీస్ విధులు అధిక ఒత్తిడితో కూడుకున్నవని, అందువల్ల ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని సీపీ సూచించారు. "శారీరక దృఢత్వం, భావోద్వేగ సమతుల్యత, వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన పోలీసు వ్యవస్థ ద్వారానే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందన్నారు.

# గుంటూరు జిల్లాలో రాజకీయం చేయాలంటే పీహెచ్‌డీ కావాలి



**పల్నాడు, జూన్ 21:** గుంటూరు జిల్లాలో రాజకీయం చేయాలంటే పీహెచ్‌డీ కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాజకీయం పుట్టింది గుంటూరులో అంటారని, మరొక 30 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండేలా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. బ్రిటీష్ పాలనలో ఎలాంటి అంధకారం ఉందో అటువంటి అంధకారమే జగన్ పాలనలో ఉందని అన్నారు. దేశంలో ఏపీలో మాత్రమే భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఆది వారం ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ..'రెండేళ్లలో ఏం చేశామో పుస్తకం వేసి మరీ చర్చకు రమ్మంటున్నాం. గొడ్డలి పార్టీ పాల నలో పల్నాడులో ప్రతి రోజు ఏదో ఒక వార్త వినాల్సి వచ్చేది. జగన్ ఎన్నో తప్పుడు బటన్లు నొక్కాడు. చంద్రబాబును అరెస్ట్ చేసి.. గొడ్డలి పార్టీ భూస్థాపితం అయ్యే తప్పుడు బటన్ కూడా నొక్కాడు. భాష్యం ప్రవీణ్‌కు టీడీపీలో ఉజ్వల మైన భవిష్యత్ ఉంది. మీ ఉత్సాహం చూస్తుంటే నాకు పూనకం వస్తుంది'..'ఎన్నికల సభ కంటే ఉత్సాహంగా రెండేళ్ల విజయోత్సవ సభ జరిగింది. ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు గురించి అవాకులు చవాకులు పేలుతున్నారు. కృష్ణ కాదు కృష్ణ దేవరాయలు అని గుర్తుపెట్టుకోండి. ఆయన వ్యక్తిత్వం మాకు తెలుసు. ప్రజా సమస్యల గురించి నిత్యం మాట్లాడుతుంటారు' అని అన్నారు.

# సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ . డ్రైవ్..279 మందిపై కేసులు







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 21 (పీపుల్స్ న్యూస్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ట్రాఫిక్ ఐ.జి హన్మంతరావు తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 279 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 228 ద్విచక్ర వాహనదారులు, 08 ఆటోలు, 43 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 230 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,- 33 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, - 16 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం లో 622 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 00 మందికి జరిమానా, జైలు శిక్ష, 01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 621 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# ప్రధాని మోదీ చొరవతో యోగాకు అంతర్జాతీయ గుర్తింపు



**నెల్లూరు, జూన్ 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. (ఆదివారం) నెల్లూరులోని స్వతంత్ర పార్క్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వాకర్స్, కరాటే స్టూడెంట్స్‌తో కలిసి మంత్రి యోగాసనాలు ఆచ రించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లా డారు. ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో యోగా దినోత్సవం జరుపు కోవడం భారతీ యులందరికీ గర్వ కారణమని వ్యాఖ్యానిం చారు. భారతీయ సంస్కృతైన యోగాకి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో యోగా వేడుకలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, తద్వారా రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమని చెప్పుకొచ్చారు. జగన్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన స్వతంత్ర పార్క్‌ను తాము అద్భుతంగా పునరుద్ధరిం చామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో కాటేజీల వివాదం- దాతృత్వం 'ముసుగులో' - దాతల 'గోల్‌మాల్'

**శ్రీశైలం:** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో దాతృత్వం ముసుగులో జరుగుతున్న గోల్‌మాల్ ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. 'స్వామి వారికి సేవ చేస్తాం, భక్తుల కోసం కాటేజీలు కట్టిస్తామంటూ' దేవదాయ శాఖ నుంచి స్థలాలు పొందిన కొందరు బడా బాబులు ఆ తర్వాత వాటిని తమ సొంత జాగీరులా మార్చేసుకుం టున్నారు. వైఎస్సార్సీపీ హయాంలో సాఫ్ట్‌వేర్ పేరుతో ఒక సంస్థ చేసిన మాయాజాలంతో పాటు కొందరు రాజకీయ నేతలు, కాంట్రాక్టర్ల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నా యి. శ్రీశైలంలో కాటేజీలను నిర్మించి దేవస్థా నానికి అప్పగిస్తామని స్థలాలు తీసుకుంటున్న దాతలు వాటిని తమ ఆధీనంలోనే ఉంచుకో వడం వివాదాస్పదంగా మారుతోంది. దర్శి వైఎ స్సార్సీపీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి వివాదం వెలుగులోకి రావడ ంతో హడావుడిగా వారి ప్రతినిధి దేవస్థానానికి కాటేజీని అప్పగించారు. తాజాగా గత ప్రభుత్వ ంలో జరిగిన మరో వివాదం వెలుగుచూసింది. '9 అండ్ 9' అనే సంస్థ వైఎస్సార్సీపీ హయాం లో ఆలయానికి సాఫ్ట్‌వేర్‌ను అందిస్తామని దాని నిర్వహణ బాధ్యతలనూ తామే ఉచితంగా చూస ుకుంటామని ముందుకొచ్చింది. దీంతో దేవస్థా నం అధికారులు ఆ సంస్థకు ఒక కాటేజీని కేటాయించారు. విద్యుత్తు సరఫరాను నిలిపివేసిన అధికారులు : సాధారణంగా ఏడాదికి 30 రోజుల పాటు దాతలకు ఆ కాటేజీని ఇవ్వాలి.

# చంద్రబాబు రైతులకు క్షమాపణ చెప్పాలి



ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులను వంచిస్తోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద అరకొర నిధులు విడుదల చేసి, వరుసగా మూడో ఏడాది కూడా రైతులకు అన్యాయం చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 20న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడత ఆర్థిక సాయాన్ని రైతుల ఖాతాల్లో జమచేసింది. పీఎం-కిసాన్ పథకం నిధులతో కలిపి సుమారు 46.86 లక్షల రైతు కుటుంబాలకు ఈ ప్రయోజనం చేకూరింది. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 5,000, కేంద్రం వాటాగా రూ. 2,000 కలిపి ప్రతి లబ్ధిదారుడికి మొత్తం రూ. 7,000 చొప్పున అందాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల.. ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది అర్హులైన రైతులు ఉండగా.. కేవలం కొంతమందికి మాత్రమే నిధులు కేటాయించారంటూ ఆమె ఆక్షేపణ వ్యక్తంచేశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, పంటల బీమా వంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సూచించారు.

# అల్లూరి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత 1,125 కిలోల సరకు స్వాధీనం



**అల్లూరి సీతారామరాజు జిల్లా:** నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతం మీదుగా అక్రమంగా రవాణా అవుతున్న భారీ గంజాయి డంప్‌ను పట్టుకున్నారు. పక్కా సమాచారంతో మెరుపుదాడి చేశారు. పాడేరు ఏజెన్సీ పరిధిలోని ముంచంగిపుట్టు మండలం బూసిపుట్టు సమీపంలో ఈ భారీ పట్టివేత జరిగింది. 1,125 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఈ సరకు విలువ మార్కెట్లో సుమారు రూ. 5 కోట్ల 62 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. రూట్ మార్చిన స్మగ్లర్లు : స్మగ్లర్లు పోలీసుల కళ్లుగప్పేందుకు కొత్త రూట్ ఎంచుకున్నారు. రెండు రాష్ట్రాల సరిహద్దులను వాడుకున్నారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా 'జనతా పై' అనే ప్రాంతం నుంచి గంజాయిని బయలుదేరారు. అక్కడి నుంచి ఆంధ్రాలోని ముంచంగిపుట్టు మీదుగా రవాణా చేస్తున్నారు. ఏపీ సరిహద్దులు దాటుకుని మళ్లీ ఒడిశాలోని జైపుర్‌కు తీసుకెళ్లేలా ప్లాన్ గీశారు. దట్టమైన కొండ మార్గాలను ఆసరాగా చేసుకుని ఓ బొలెరో వాహనంలో సరకును తరలిస్తున్నారు. ఫోన్ ట్రాకింగ్‌తో చిక్కారు : స్మగ్లర్లు ఎంత పకడ్బందీగా ప్లాన్ చేసినా పోలీసుల నిఘా ముందు తేలిపోయారు. పోలీసులకు గంజాయి రవాణాపై ముందస్తు సమాచారం అందింది. ఎన్‌సీబీ విశాఖ డివిజన్ ఎస్పై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం రంగంలోకి దిగింది. స్మగ్లర్ల కదలికలను పసిగట్టేందుకు టెక్నాలజీని వాడుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వారి కాల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేశారు. వారు కచ్చితంగా ఎక్కడున్నారో గుర్తించి, బూసిపుట్టు వద్ద వాహనాన్ని అడ్డగించి సరకును సీజ్ చేశారు. ఈ మెరుపు ఆపరేషన్‌లో బొలెరో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు ఆంధ్రాకు చెందిన వారు కాగా, మరొకరు ఒడిశాకు చెందిన వ్యక్తి. ఆంధ్రాకు చెందిన గోపాలు, అనంతరామ, అలాగే ఒడిశాకు చెందిన కరణ్ అనే నిందితులను అరెస్టు చేశారు. వాహనంలో ఉన్న గంజాయిని తూకం వేయగా అది 1,125 కిలోలు ఉన్నట్లు తేలింది. కిలో గంజాయి విలువ రూ. 50 వేల చొప్పున లెక్కిస్తే, మొత్తం సరకు విలువ రూ. 5.62 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. అందుకే ఈ దారులు : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయిపై ఉక్కుపాదం మోపింది. ఏజెన్సీలో గంజాయి నిర్మూలనకు 'ఈగల్ టీమ్స్'ను ప్రత్యేకంగా రంగంలోకి దించింది. విశాఖ, అల్లూరి జిల్లాల ఏజెన్సీలో గంజాయి సాగును కంప్లీట్‌గా ధ్వంసం చేసింది. ఏపీలో గంజాయి దొరకడం కష్టంగా మారడంతో స్మగ్లర్లు పక్క రాష్ట్రమైన ఒడిశా వైపు చూస్తున్నారు. అక్కడి నుంచి దొంగచాటుగా ఏపీ బార్డర్ మీదుగా రవాణా చేస్తూ పట్టుబడుతున్నారు. గంజాయి స్మగ్లర్లు ఎప్పటికప్పుడు సరికొత్త పద్ధతులు వాడుతున్నారు. గతంలో మొక్కలు, ఆకుల రూపంలో గంజాయిని తరలించేవారు. కానీ ఇప్పుడు మరింత అడ్వాన్స్ అయ్యి గంజాయిని ద్రవరూపంలోకి మారుస్తున్నారు. తద్వారా తనిఖీల్లో పోలీసుల కళ్లు గప్పాలని చూస్తున్నారు. ఏపీలో సాగును నిర్మూలించినా, ఒడిశా నుంచి వస్తున్న సరకును ఆపడానికి రెండు రాష్ట్రాల ప్రభుత్వాల మధ్య మరింత సమన్వయం అవసరమని అధికారులు భావిస్తున్నారు. కొనుగోలుదారుల కోసం వేట : పట్టుబడిన సరకును ఒడిశాలోని జైపుర్‌కు తీసుకెళ్తున్నట్లు విచారణలో తేలింది. దీంతో జైపుర్‌లో ఉన్న అసలు కొనుగోలుదారులను పట్టుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. వారెవరు అనే దానిపై ఆరా తీస్తున్నారు. జైపుర్‌లోని ముఠా సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అంతర్రాష్ట్ర ముఠాల ఆటకట్టించే వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని ఎన్‌సీబీ అధికారులు స్పష్టం చేశారు.







# నీట్ యూజీ రీఎగ్జామ్- పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ, జూన్ 21:** ఆదివారం జరిగే నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్‌కు సర్వసిద్ధమైంది. పరీక్షను పారద ర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుం డా నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా అధికా రులు విస్తృత భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యం లో ఈసారి జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ), రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసు శాఖలు అత్యంత అప్రమ త్తంగా వ్యవహరిస్తున్నాయి.సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘాదేశంలోని 551 నగరాల్లోని 5,440 పరీక్షా కేంద్రాలతో పాటు విదేశాల్లోని 14 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించను న్నారు. ఈ పరీక్షకు 22.79 లక్షలకుపైగా మంది విద్యారు లు హాజరుకానున్నారు. గతంలో ప్రశ్న పత్రాలు లీకైన నేపథ్యంలో ఎన్?టీఏ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు, దివ్యాంగులకు సాయం త్రం 6.20 గంటల వరకు పరీక్ష రాసే అవకాశ ం కల్పించారు. స్థానిక ఇంటెలిజెన్స్ యూనిట్లు, క్రిమినల్ ఇంటెలిజెన్స్ బృందాలను అప్రమత్తం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. సోషల్ మీడి యా వేదికలపై 24 గంటలూ నిఘా కొనసాగు



తోందని, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.2లక్షల సిబ్బంది మోహరింపు పరీక్షల సమర్థ నిర్వహణకు 2 లక్షల మందికి పైగా సిబ్బంది సేవలను వినియోగిస్తున్నారు. ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాల భద్రత కోసం సీఏపీఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలుగా పనిచేయను న్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో భద్రతా సిబ్బందిని మోహరించారు. విద్యార్థులు అడ్మిట్ కార్డు, గుర్తింపు కార్డు, ఫొటో మినహా ఇతర వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని, పరీక్షా కేంద్రాల్లోనే పెన్నులు అందజేస్తామని అధికారులు తెలిపారు.పరీక్ష సీసీటీవీలుదేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహణ కోసం భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. లఖ్?నవూలోని 75 పరీక్షా కేంద్రాల వద్ద త్రిస్థాయి పోలీసు భద్రతను ఏర్పాటు చేసినట్లు జాయింట్ పోలీస్ కమిషనర్ బబ్లూ కుమార్ తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతల కోసం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 163 అమలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీలు, జామర్లు ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లకు వచ్చే విద్యార్థుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సైబర్ కేఫేలు, ఫొటోకాపీ దుకాణాలపై కూడా నిఘా పెంచారు. పరీక్షా కేంద్రాల్లో జామర్లు, సీసీటీవీ కెమెరాలు, కట్టుదిట్టమైన తనిఖీ ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు తాగునీరు, భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌలిక సదుపాయాలను యంత్రాంగం సిద్ధం చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం పలు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేశారు."అవకతవకలకు తావు రీ-నీట్ పరీక్షపై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే స్పందిస్తూ, గతంలో జరిగిన అవకతవకలు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయని అన్నారు. ఈసారి ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుందని చెప్పారు. "గతంలో జరిగిన స్కామ్ వల్ల విద్యార్థులు మళ్లీ పరీక్ష రాయాల్సి వస్తుండటం బాధాకరం. అయితే, అవకతవకలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈసారి పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరుగుతాయని ఆశిస్తున్నాం" అని రాందాస్ అథవాలే పేర్కొన్నారు.పారదర్శక పరీక్ష నిర్వహణపై దృష్టిదేశవ్యాప్తంగా ప్రశ్నపత్రాల భద్రత నుంచి పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ వరకు ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. కట్టుదిట్టమైన తనిఖీలు, నిఘా వ్యవస్థలు, ఇంటెలిజెన్స్ మానిటరింగ్, భారీ పోలీసు బందోబస్తుతో ఈసారి రీ-నీట్ పరీక్షను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

# బీజేపీ కుట్రలు ప్రజలకు తెలియాలనే ఈ పోరాటం


**న్యూఢిల్లీ, జూన్ 21:** తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని అధికార బీజేపీ, ఎన్నికల సంఘం(జుజ) లాలూచీ పడి కుట్రపూరితంగానే తన నామినేషన్‌ను తిరస్కరించాయని ఆమె ధ్వజమెత్తారు. తనపై వస్తున్న ఆరోపణలను మీనాక్షి పూర్తిగా ఖండించారు. తన రాజ్యసభ సీటును అక్రమంగా చోరీ చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.నాపై ఎలాంటి లీగల్ కేసులు లేవునామినేషన్ పత్రాల్లో తప్పుడు సమా చారం ఇచ్చానంటూ వస్తున్న వార్తలపై మీ నాక్షి నటరాజన్ స్పష్టతనిచ్చారు. 'నాపై ఎలాంటి లీగల్ కేసులు లేవు. అసలు నామినేషన్ పత్రంలో 'లీగల్ నోటీస్'కు సంబంధించిన ప్రత్యేక కాలమ్ ఎక్కడా లేదు. లేని కాలమ్‌ను సాకుగా చూపి, సాంకేతిక కారణాల పేరుతో నా నామినేషన్‌ను తిరస్కరించడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం' అని ఆమె మండిపడ్డారు. కావాలనే బీజేపీ తనపై అబద్ధాలు సృష్టిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించా రు.కాంగ్రెస్ నేతల పాత్ర లేదు.. అంతా బీజేపీ కుట్రే!ఈ నామినేషన్ తిరస్కరణ వెనుక సొంత పార్టీ నేతల హస్తం ఉందంటూ వస్తున్న పుకార్లను ఆమె తోసిపుచ్చారు. 'నా నామినేషన్



తిరస్కరణలో కాంగ్రెస్ నేతల పాత్ర ఏమాత్రం లేదు. మా పార్టీ అంతా ఏకతాటిపైనే ఉంది. ఇదంతా పూర్తిగా బీజేపీ ఆడిన నాటకం. ప్రజాస్వామ్య వ్యవస్థలను వాడుకుని బీజేపీ చేసు న్న కుట్రలను, అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లడమే నా ప్రస్తుత పోరాటం' అని మీనాక్షి స్పష్టం చేశారు.ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటాంకేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి లొంగి ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిం చిందని, విపక్ష నాయకులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆమె ఆరోపించారు. చట్టబద్ధంగా దక్కాల్సిన రాజ్యసభ స్థానాన్ని కుతంత్రాలతో లాక్కున్నారని, ఈ అన్యాయంపై వెనక్కి తగ్గేదే లేదని, ప్రజల మద్దతుతో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తానని మీనాక్షి నటరాజన్ తేల్చిచెప్పారు.

# పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.

**కోల్‌కతా, జూన్ 21:** పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును ఢీకొన్న ఘట నలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఘటనకు సంబ ంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదివారం ఉదయం నార్త్ బెంగాల్ స్టేట్ ట్రా న్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు చెందిన బస్సు మైనాగురి నుంచి డోమోహానికి బయలు దేరింది. ఉల్లదబారి ఏరియాలో బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్‌ను ఢీకొట్టింది.దీంతో బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమచారం అందుకున్న



పోలీసులు, రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డవారిని జల్పాయ్‌గురి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఐదు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 23 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 17 మందిలో చాలా మం ది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికా-ఇరాన్ చర్చలకు రంగం సిద్ధం

**అమెరికా-ఇరాన్:** మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించి తుది, సాంకేతిక అంశాలపై చర్చించేందుకు ఇరు దేశాలు సిద్ధమయ్యాయి. స్విట్జర్లాండ్ (స్విస్) వేదికగా జరగనున్న ఈ చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆదివారం స్విట్జర్లాండ్ చేరుకున్నారు. మిగతా అమెరికా ప్రతినిధులైన స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఇప్పటికే స్విస్‌లో ఉన్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు.ఈ చర్చల్లో ఇరాన్, అమెరికాతోపాటు మధ్యవర్తిత్వం



వహిస్తున్న పాకిస్తాన్, ఖతార్ కూడా పాల్గొంటున్నాయి. ఈ చర్చల్ని సాంకేతికపరమైన అంశాలుగా పేర్కొంటున్నారు. ఆదివారమే ఈ చర్చలు జరిగే అవకాశం ఉంది. నిజానికి ఈ చర్చలు గత శుక్రవారమే జరగాలి. కానీ, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ చర్చలకు నిరాకరించింది. దీంతో ఆదివారం మళ్లీ చర్చలు జరిగే ఛాన్స్ ఉంది. చర్చలు సానుకూలంగా సాగుతాయని ఆశిస్తున్నట్లు జేడీ వాన్స్ చెప్పారు. ఇరాన్ అణుకార్యక్రమంతోపాటు ప్రాంతీయ భద్రత ప్రధానంగా ఈ చర్చలు జరుగుతాయి. ఇరాన్‌లోని అణుకేంద్రాలను ఐక్యరాజ్యసమితి కమిటీ తనిఖీ చేసేందుకు అనుమతించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అలాగే, ఖతార్‌లో నిలిపివేసిన ఆరు బిలియన్ డాలర్ల ఇరాన్ డబ్బులను తీసుకునేందుకు అమెరికా అంగీకరించనుంది.

# ప్రపంచ శాంతికి యోగా మార్గం చూపుతుంది అన్ని వయసుల వారు ఆచరించాలి : ప్రధాని మోదీ

**కోల్‌కతా:** యోగా ప్రపంచంలోనే అతిపెద్ద సామూహిక ఉత్సవంగా మారిందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఏడాదిలో సుదీర్ఘమైన రోజు అయి నందునే జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. యోగాను కేవలం కొన్ని ప్రత్యేక సందర్భాలకే పరిమితం చేయకుండా జీవితంలో భాగంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలోని రెడ్ రోడ్ వేదికగా జరుగుతున్న కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. యోగా కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదని, ప్రపంచ శాంతికి కూడా మార్గం చూపగలదని, అన్ని వయసుల వారు యోగాను ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు'జూన్ 21 భూమిపై కొంతభాగంలో ఏడాదిలోనే సుదీర్ఘమైనరోజు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కారణంగా ఈ రోజు విశ్వంలోనే అతిపెద్ద సామూహిక కార్యక్రమంగా నిలుస్తోంది. విశ్వంలోని వేర్వేరు భాగాల్లో యోగాకు సంబంధించి ఒకదానిని మించి మరొకటి అనే విధంగా అద్భుతచిత్రాలు వస్తున్నాయి. దేశంలో హిమాలయాల నుంచి హిందూ మహాసముద్రం వరకు, తూర్పున బంగాల్ నుంచి పశ్చిమాన సౌరాష్ట్ర వరకు దేశమంతా యోగాశక్తితో చైతన్యవంతంగా కనిపిస్తోంది. యోగాను కేవలం ప్రత్యేక సందర్భాలకు మాత్రమే పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జీవనశైలి వ్యాధులు,



మానసిక ఒత్తిడి, అంటురాని వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో యోగ ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శకంగా నిలుస్తోంది' అని మోదీ పేర్కొన్నారు.'70 ఏళ్లలోనూ ఆరోగ్యంగా ఉండాలి"ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అంటే వయస్సు పైబడినా సామర్థ్యం తగ్గకూడదు. యోగా మన జీవితం నిరంతర వృద్ధి చెందేలా చేస్తుంది. 20 ఏళ్ల వయసులో ఉన్నదానికంటే 40 ఏళ్లలో మరింత శరీర సౌలభ్యాన్ని కలిగి ఉండాలి. 30 ఏళ్ల వయసుతో పోలిస్తే 50 ఏళ్లలో మరింత ఉత్సాహంగా ఉండాలి. 50ఏళ్లలో కంటే 70ఏళ్ల వయస ులో మరింత రోగ నిరోధకత కలిగి ఉండాలి. అందుకు యోగా సహాయపడుతుంది. మన శరీరాన్ని అనువుగా, మన శక్తిస్థా యులు అధికం గా ఉండేందుకు యోగా సాయపడుతుంది. అలాగే ప్రశాంతమైన, ఒత్తిడి లేని జీవితం గడపడానికి కూడా సాయపడుతుంది. జీవనశైలి వల్ల వచ్చేరోగాలను దూరం చేస్తుంది. అంతేకాకుండా జీవితకాలం నిత్య విద్యార్థిగా ఉండాలని యోగా బోధిస్తుంది. మన గురించి మనం ఎంత ఎక్కువ తెలుసుకుంటే మనల్ని మనం అంత మెరుగ్గా మలుచుకోగలం. అందుకే ఆరోగ్యకరమైన వృద్ధాప్యమనే యోగా థీమ్ కేవలం వయసు పైబడినవారికే కాదు. అన్ని వయసుల వారికీ సంబంధించినదని భావించాలి."--నరేంద్ర మోదీ, ప్రధానమంత్రిఈ కార్యక్రమంలో బంగాల్ గవర్నర్ ఆర్?ఎన్? రవి, ముఖ్యమంత్రి సువేందు అధికారి, ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది యోగా సాధకులతో కలిసి ప్రధాని మోదీ ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా ఉండాలనే థీమ్‌తో ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మోదీ తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా 2,500 ప్రాంతాల్లో వేడుకలుఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 2,500 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. 210కు పైగా భారత రాయబార కార్యాలయాలు, దౌత్య మిషన్లు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటు న్నాయి. ఆరోగ్యం, సామరస్యం, సమష్టి సంక్షేమానికి యోగ ఒక ప్రపంచ ఉద్యమంగా మారిందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ప్రపంచ జనాభాలో వృద్ధుల సంఖ్య పెరుగుతు న్న నేపథ్యంలో ఆరోగ్యవంతమైన, చురుకైన జీవనశైలిపై అవగాహన పెంచడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొంది.యోగా దినోత్సవానికి ప్రపంచ గుర్తింపుప్రధాని నరేంద్ర మోదీ 2014లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయి యోగా దినోత్సవాన్ని ప్రకటించాలని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతు తెలిపాయి. అనంతరం 2015 జూన్ 21న తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించబడింది. అప్పటి నుంచి యోగ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, సమగ్ర జీవనానికి ప్రతీకగా మారి కోట్లాది మందిని ఒకే తాటిపైకి తీసుకొస్తోంది.






# జీవితంలో ఒక్కసారైనా దర్శించాల్సిన పుణ్యక్షేత్రం- 84 వేల మంది ఋషులు తపస్సు చేసిన దేవభూమి ఇదే!

హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా దర్శించాలని ఎదురు చూసే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం. ఎనభై నాలుగు వేలమంది ఋషులు తపస్సు చేసిన తపోభూమిగా, ముక్కోటి దేవతలు కొలువుదీరిన దేవభూమిగా నైమిశారణ్యం ప్రసిద్ధి చెందింది. అందమైన ప్రకృతి సౌందర్యాలు మధ్య, ప్రశాంతమైన వాతావరణంలో, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండే ఆలయ సముదాయాలతో అలరారే పుణ్యక్షేత్రం నైమిశారణ్యం క్షేత్రం విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

పురాణాల పుట్టినిల్లు!హిందూ సంప్రదాయం ప్రకారం ఏ వ్రతం చేసినా, ఏ పూజ చేసినా ఆ వ్రతానికి ఒక కథ ఉంటుంది. ప్రతి కథలోనూ 'పూర్వం నైమిశారణ్యంలో సూత మహాముని శౌనకాది ఋషులకు' అంటూ కథ ప్రారంభం కావడం మనకు తెలిసిందే! ప్రత్యేకించి సత్యనారాయణ స్వామి వ్రత కథ, వినాయక చవితి వ్రత కథ వంటి వాటిల్లో ఈ ప్రస్తావన మనందరికీ సుపరిచితమే! అలాగే వ్యాసమహర్షి అష్టాదశ పురాణాలు ఇక్కడే రచించారని ఈ క్షేత్ర స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అంతేకాదు శ్రీ మద్ భాగవతం, పద్మ పురాణం, వాయు పురాణం, మార్కండేయ పురాణం వంటి అనేక పురాణాలు తొలిసారిగా ఋషులకు వివరించిన దివ్య ప్రదేశమే నైమిశారణ్యం. అందుకే ఈ క్షేత్రాన్ని పురాణాల పుట్టినిల్లుగా పిలుస్తారు.నైమిశారణ్యం ఎక్కడుంది?

నైమిశారణ్యం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సీతాపూర్ జిల్లాలో గోమతి నదీతీరంలో వెలసి ఉంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు స్వయంవ్యక్తమైన 8 తపోవనాల్లో నైమిశారణ్యం కూడా ఒకటి. భగవంతుడు తనంత తానే స్వయంగా ప్రకటితమైన ప్రదేశాలు దివ్యాలయాలుగా విరాజిల్లుతున్నాయి. అవే శ్రీరంగం, తిరుమల, ముక్తినాథ్, శ్రీముష్ణం, తోటాద్రి, పుష్కరం, బద్రీనాథ్, నైమిశారణ్యం. ప్రతి హిందువు తన జీవితకాలంలో ఈ 8 క్షేత్రాలు దర్శించాలని తపిస్తారు. ఇంతటి విశిష్టత కలిగిన నైమిశారణ్యం క్షేత్ర పురాణం గురించి తెలుసుకుందాం.క్షేత్ర పురాణం





ద్వాపర యుగం అంతమై కలియుగ ఆరంభమైన సమయంలో తాము తపస్సు చేసుకోవడానికి ఓ పుణ్య ప్రదేశాన్ని చూపించమని మహర్షులు, ఋషులందరూ కలిసి బ్రహ్మదేవుని ప్రార్థించారంట! అప్పుడు బ్రహ్మ ఓ పెద్ద చక్రాన్ని సృష్టించి, మహర్షులను దానివెంట వెళ్లమని, ఎక్కడైతే ఆ చక్రం ఆగి విరుగుతోందో ఆ ప్రదేశమే తపోభూమి అని, యజ్ఞార్హత కలిగిన ప్రదేశమని సూచించాడంట! చక్రాన్ని అనుసరించిన మునులు

బ్రహ్మదేవుని ఆదేశం మేరకు మునులంతా చక్రాన్ని అనుసరించి వెళ్తే ఆ చక్రానికి ఉండే అంచు అంటే 'నేమి' ఈ అరణ్య ప్రాంతంలో పడిందట! అలా 'నేమి' పడిన అరణ్య ప్రాంతం కాబట్టి ఈ తపోవనానికి నైమిశారణ్యం అనే పేరు వచ్చింది. ఆ విధంగా నైమిశారణ్యం భగవంతుని స్వయంవ్యక్త క్షేత్రాల్లో ఒకటిగా నిలిచింది.పురాణాలు బోధించిన పుణ్యభూమి

ఈ నైమిశారణ్యంలోనే వ్యాస మహర్షి చతుర్వేదాలను, అష్టాదశ పురాణాలను తన శిష్యులకు బోధించాడంట! అలాగే సూత మహాముని, శౌనకాది మునులకు అష్టాదశ పురాణాలు ఇక్కడే వినిపించాడట! వైశంపాయనుడు కూడా ఇక్కడే భాగవత పారాయణ చేసాడంట! అలాగే సూత ముని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విధానాన్ని, వ్రతకథను తొలిసారిగా నైమిశారణ్యంలోనే వివరించాడంట! అలాగే శ్రీరాముడు నైమిశారణ్యంలోనే అశ్వమేధ యాగాన్ని చేసి, సీతాదేవి పేరిట ఓ గ్రామాన్ని దానం చేసినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఆ గ్రామాన్నే ఇప్పుడు సీతాపూర్ గా పిలుస్తున్నారు. నడిచే దైవంగా ఖ్యాతి చెందిన శ్రీ ఆది శంకరాచార్యుల వారు కూడా తమ దిగ్విజయ యాత్రలో భాగంగా నైమిశారణ్యాన్ని సందర్శించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.నైమిశారణ్యంలో దర్శించాలి ్సన ఆలయాలుఅనేక ఆలయాలకు నెలవుగా చూద్దాం.చక్రతీర్థంబ్రహ్మదేవుడు విసిరిన చక్రం పడిన పవిత్ర ప్రదేశమే చక్రతీర్థం. ఈ పవిత్ర తీర్థంలో స్నానమాచరిస్తే శారీరక మానసిక రుగ్మతలు నయమవుతాయని విశ్వాసం. ఈ చక్రతీర్థం చుట్టూ వినాయకుడు, సీతారామలక్ష్మణులు ఆలయాలతో పాటు ప్రధానంగా భూతేశ్వర్ మహాదేవ్ మందిరాన్ని కూడా భక్తులు తప్పకుండా దర్శించుకోవాలి. పరమేశ్వరుడు ఇక్కడ స్వయంభువుగా, నైమిశారణ్య రక్షకుడిగా వెలిశాడని అంటారు. సీతాదేవి పూజించిన ఈ స్వామికి అభిషేకం చేస్తే ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించిన ఫలం కలుగుతుందని శాస్త్ర వచనం.లలితాదేవి ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో

# నీలి మేఘమాలవో, నీలాల తారవో!

నీలి మేఘ మాలవో, నీలాల తారవో! నీ సోయగాలలో మదినీ దోచిపోదువో.. రాగాల తేలిపోదమే! జాగేల చాలునే! రావో యుగాల ప్రేయసీ నన్నాదరించవే!" అంటూ ఖాళీగా ఉన్నపుడు మనసులో పాడుతుంటారా? లేదంటే ఖాళీ ప్లేట్ పట్టుకుని వేళ్లతో సరిగమలు వాయిస్తుంటారా?అవేమీ కాదు! నేను మ్యూజిక్ లవర్ మాత్రమే! అంటారా? సరిగ్గా ఇలాంటి వాళ్ల కోసమే ఓ సరికొత్త ట్రెండ్ నడుస్తోందని మీకు తెలుసా ఆపాత మధురాలు మొదలుకుని ఇవాళ్టి రొమాంటిక్ గీతాల వరకూ మనసుకి నచ్చిన పాటల్ని అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్. సమయం శనివారం సాయంత్రం. అక్కడికి మిమ్మల్ని ఎవరూ ఆహ్వానించరు! మీకు మీరుగా వెళ్లి ఆస్వాదించడమే! పదండి! జామింగ్ సెషన్స్ అంటే ఏమిటో చూద్దాం!వీకెండ్ అండే పార్టీలు, పబ్?లే అనుకుంటుంటారు చాలా మంది. కానీ, కొంత మందికే తెలిసిన ట్రెండ్ జామింగ్ సెషన్. కేవలం శనివారం సాయంత్రం ఓ చిన్నపాటి కెఫేలో కలుస్తారు. అందరూ కొత్తవాళ్లే! సంగీత విద్వాంసులెవరూ ఉండరు. మీకు నచ్చిన పాట, నచ్చిన రాగంలో పాడుకోవడమే కాదు! మీకు నచ్చిన మ్యూజిక్ పరికరాన్ని తీసుకుని స్వరాలు పలికించొచ్చు. అందరూ కొత్తవాళ్లే కావడంతో సిగ్గు పడాల్సిందేమీ లేదు. పైగా అక్కడికి వెళ్తే చాలు! మీ ఆనందం రెట్టింపవుతుందనడంలో గ్యారెంటీ ఖాయం.మహిళలూ – మీ జీవ గడియారం సరిగానే పనిచేస్తోందా?అక్కడికి వచ్చేవాళ్లంతా కొత్తవాళ్లే. కానీ, మైక్ ముందుకు వెళ్లగానే వాళ్ల బిడియం మాయమైపోయి పాడుతుంటే ఒకరు గిటార్ మీటుతుంటారు, మరొకరు కీబోర్డ్ పై



వేళ్లను నాట్యం చేయిస్తుంటారు. మిగిలిన వారంతా మీ పాటను వింటూ, మ్యూజిక్ ఎంజాయ్ చేస్తూ లయబద్ధంగా చప్పట్లు కొడుతుంటారు. మీ ప్రతిభ ఏమాత్రం కొలమానం కాదు! పాల్గొనడమే జామింగ్ సెషన్స్? ప్రత్యేకత.మహిళలకు మాత్రమే!మీ మనసుకి నచ్చిన పాటల్ని నచ్చినట్లుగా అందరితో కలిసి ఆనందంగా పాడుకోవడమే జామింగ్ ప్రత్యేకత. ఇక్కడ ఎవరూ గొప్ప సింగర్లు, జడ్జిలు కాదు. సంగీతాన్ని ప్రేమించడమే వారి ప్రధాన అర్హత. అందుకే, గృహిణులు, విద్యార్థినులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగినులు ఈ సంగీత వేదికల వైపు అడుగులు వేస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారూ అక్కడకు చేరుకుంటున్నారు. మోడర్న్ మహిళల 'ఎమోషనల్ డీటాక్స్' సెంటర్స్‌గా మెట్రో నగరాలకు పరిమితమైన వీటి సందడి నుంచి నేడు టైర్ 2,3 పట్టణాలకూ చేరుతోంది.ఒత్తిడిని మాయం చేసే "మ్యూజిక్ థెరపీ"ఉరుకుల, పరుగుల జీవనశైలితో మహిళలకు వ్యక్తిగత సమయం దొరకడం లేదు. ఈ జీవన ప్రయాణంలో తమని తాము కోల్పోతున్నామనే చాలామంది భావన. దీన్ని పోగొట్టేందుకు జామింగ్ సెషన్స్ వంటివి మ్యూజిక్ థెరపీగా పనిచేస్తున్నాయి. చాలామందికి పాటలు పాడాలనే కోరిక ఉన్నా 'స్టేజ్ ఫియర్' పెద్ద అవరోధంగా ఉంటుంది. 'ఎవరు, ఏమనుకుంటారో' అనే బిడియం వారిని అడ్డుగోడగా మారుతుంది. కానీ, ఈ జామింగ్ కల్చర్ వాటన్నింటినీ తుడిచేస్తుంది. తప్పులు దొర్లినా, స్వరం కాస్త అటు ఇటు అయినా పాడే ప్రతి పాటకూ చప్పట్ల రూపంలో మీకు ప్రోత్సాహం దొరుకుతుంది. సరిగ్గా ఇలాంటి ప్రోత్సాహక పూరిత స్వేచ్ఛా వాతావరణం అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. ఈ నేపథ్యంలో ఇంటి పనులు, ఉద్యోగాల్లో ఒత్తిడి ఫీలవుతున్న మహిళలే కాదు! విద్యార్థినులూ ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సంస్కృతిలో భాగమవ్వడానికి గృహిణులూ ఆసక్తి చూపుతున్నారు. తమలో దాగున్న సృజనాత్మకతకు మెరుగులు దిద్దుకుంటూనే మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారు.మనిషికీ, మనిషికీ మధ్య దూరం పెరుగుతున్న ఈ రోజుల్లో ఇలాంటి జామింగ్ సెషన్స్ (సంగీత వేదికలు) సామాజిక చొరవనూ పెంచుతున్నాయి. కేవలం పాటలే కాదు కొత్త ఆలోచనలకు సైతం వేదికవుతున్నాయి. వృత్తిపరమైన సలహాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు కొత్త స్నేహాలు చిగురిస్తున్నాయి. మీరూ ఈ సంగీత సాయంత్రాల్లో పాల్గొనండి, వినిపించే ప్రతి రాగంలోనూ ఒక కొత్త కథ, పలికే ప్రతి స్వరంలోనూ ఒక కొత్త స్నేహం మిమ్మల్ని

# వర్షాకాలంలో అనారోగ్యం ముప్పు – "ఆకుకూరలు, బజ్జీలు, పకోడీలతో కాస్త జాగ్రత్త"



వర్షాకాలం వచ్చిందంటే చాలు, జీర్ణక్రియ కొంచెం మందగిస్తుంది. జలుబు, దగ్గు, జ్వరాలు మన మీద దాడి చేస్తుంటాయి. ఈ క్రమంలో ఇలాంటి అనారోగ్య సమస్యల బారినపడకూడదంటే– రోగనిరోధక శక్తిని పెంచే, తేలిగ్గా జీర్ణమయ్యే పదార్థాలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఆహారమే ఔషధమని గుర్తించి కొన్ని నియమాలు పాటించాలంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఆరోగ్య రక్ష : పసుపు, దాల్చిన చెక్క, మిరియాలు, వెల్లుల్లి, జీలకర్ర, అల్లం వంటి పదార్థాల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు జలుబు, దగ్గుల నుంచి రక్షణ కల్పిస్తాయంటున్నారు నిపుణులు. జలుబు, వికారం, ఆర్థరైటిస్, మైగ్రేన్లు, రక్తపోటు వంటి అనేక వ్యాధుల చికిత్సకు అల్లంను వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారని చీఫ్‌అశీఖశ్రీ ాఆసిరి ధాన్యాలు : జొన్నరొట్టె, కొర్ర అన్నం, రాగి సంగటి ఇలాంటివి రక్తంలో గ్లూకోజ్ లెవల్స్?ను సమతౌల్యం చేయడంలో సాయపడతాయి. అందుకే, ఈ చిరుధాన్యాలను ఆరోగ్యసిరి అనడంలో అతిశయం లేదు.

వేడివేడిగా : వర్షాకాలంలో మనం తీసుకునే ఆహార పదార్థాలు, పానీయాలు వేడివేడిగా ఉండాలి. అవి శరీరాన్ని వెచ్చగా ఉంచుతాయం టున్నారు నిపుణులు. గొంతు, జలుబు సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. అంతేకాదు, జీర్ణక్రియ మెరుగుపడుతుందట.న్యూస్ పేపర్లో ప్యాక్‌చేసిన ఫుడ్స్? తింటున్నారా – ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా?ప్రొటీన్లు : శనగ, పెసర, కందిపప్పు తినడం వల్ల శరీరానికి అవసరమైన ప్రొటీన్లు అందుతాయంటున్నారు నిపుణులు. తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందట.

పండ్లు : యాపిల్, బొప్పాయి, అరటి, దానిమ్మ, జామ తదితర పండ్లు తినడం వల్ల సి విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరానికి బలం చేకూరి, అలసట తగ్గుతుందట. యాపిల్ శక్తిని సరఫరా చేయడమే కాకుండా శరీరంలో పెరుగుదల, ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక పనితీరు మొదలైన అనేక ముఖ్యమైన ప్రక్రియలలో కూడా పాల్గొంటాయని చీఫ్‌అశీఖశ్రీ

ఘాటైన రసం : గ్లాసున్నర నీళ్లలో కొన్ని టొమాటో ముక్కలు, తగినంత అల్లం తరుగు, మిరియాల పొడి, జీలకర్ర, ఉప్పు, పసుపు వేసి

# పౌర్ణమికి ముందు కుబేర పూజ- ఇలా చేస్తే అష్టైశ్వర్యాలు మీ సొంతం!

ఐశ్వర్యానికి అధిపతియైన కుబేరుని భక్తితో పూజించే వారికి సకల సంపదలతో పాటు ఆయురారోగ్య ఐశ్వర్య భాగ్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. మరి భాగ్యాలను ప్రసాదించే కుబేరుని ఎప్పుడు పూజించాలి? ఎలా పూజిస్తే అదృష్టం వరిస్తుందో ఈ కథనంతో తెలుసుకుందాం.

**ఎవరీ కుబేరుడు?**

సహజంగా కుబేరుని పేరు వినగానే వేంకటేశ్వర స్వామికి అప్పిచ్చిన వాడిగా మాత్రమే గుర్తొస్తుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం, లక్ష్మీదేవికి పతి అయిన వేంకటేశ్వర స్వామి అంతటివానికే అప్పిచ్చాడంటే కుబేరుడు మహా ధనవంతుడని తెలుస్తోంది. మన నిత్యజీవితంలో డబ్బున్న మారాజుల్ని కుబేరులతో పోలుస్తాం. సిరి సంపదలకు, నవ నిధులకు అధిపతి అయిన కుబేరుడు ఉత్తర దిక్పాలకుడు. అథర్వణ వేదం ప్రకారం ఈయన గుహ్యాధిపుడు. కుబేరుడు అంటే 'కు' అంటే అవలక్షణాలున్న, 'బేరం'




అంటే శరీరము కలవాడు అని అర్థం. పురాణాల ప్రకారం కుబేరుని స్వరూపం కుబేరుడు పేరుకి తగ్గట్టుగానే పొట్టిగా, పెద్ద పొట్టతో, మూడు కాళ్లు, ఒకే కన్ను, ఎనిమిది పళ్ళతో ఉంటాడని, ముఖము ఎడమ వైపుకి వాలినట్టు ఉంటుందనీ మన పురాణాలలో వివరించి ఉంది. శివ పురాణం, మత్స్య, స్కంద పురాణాల ప్రకారం, కుబేరుని శరీరం వినాయకుని పోలి ఉంటుందని తెలుస్తోంది.

**కుబేరుని జననం**

కైలాసం వద్ద ఉండే అలకానగరం కుబేరుని నివాస స్థలం. భరద్వాజ మహర్షి తన కుమార్తె అయిన దేవవర్ణిని విశ్రవునికిచ్చి వివాహం జరిపించారు. వీరిరువురికి జన్మించిన వాడే . విశ్రవుని కుమారుడు కాబట్టి ఇతనికి వైశ్రవణుడని పేరు. ఈ వైశ్రవణుడే కుబేరుడు.

**సకలజన పూజనీయుడు**

హిందువులే కాక, బౌద్ధ, జైన మతాల వారు కూడా అధికంగా పూజించే దైవం కుబేరుడు. బౌద్ధులు ఈయనని వైశ్రవణుడు లేదా







## శ్రీ సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు...




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 21,:** సాలూరు టౌన్ మామిడిపల్లి రోడ్డు లో వేంచేసియున్న కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ శ్రీ శ్రీ సంతోషిమాత ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కుం కుమ పూజలు నిర్వహించి, యోగ అభ్యసకులు నైన శ్రీనివాసరెడ్డి శ్రీ సంతోషిమాత అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ సమర్పించుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు అని ఆలయ భక్త బృందం తెలియజేశారు ఓం శ్రీమాత్రే నమః ఓం శ్రీ సంతోషి రూపా దేవ్యై నమః శ్రీ గణేశ పుత్రిక శ్రీ సంతోషిమాత: జై సంతోషి మాత జై జై సంతోషిమాత. నమో నమః

## యువత స్వయం శక్తితో ఎదగాలి మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్



**గుర్రంపోడు జూన్ 21 :**సమాజంలోని నేటి యువత స్వయం శక్తితో ఎదగాలని గుర్రంపోడు మండల మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అఖిల్ ఎలక్ట్రానిక్స్ షాపును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జాల యాదయ్య,,చాడ ప్రమీల ప్రమీల చక్రవర్తి గుండెబోయిన శారద కిరణ్ కుమార్,యాకాలపు కుమార్,కుటుంబ సభ్యులు కట్ట యాద య్య,కట్ట శ్రీశైలం,కట్ట కార్తీక్, జూనియర్ లైన్మెన్లు నరసింహ, సైదులు, యాదయ్య, హరిప్రసాద్, రవీంద్ర చారి, స్థానిక నాయకులు పరసనబోయిన వెంకన్న, కట్ట రమేష్,
సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి.ధర్మా మనవరాలు బాలసారె కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర



**పార్వతిపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 21,** సాలూరు టౌన్ నెయ్యిల వీధి వాస్తవ్యులు టెక్కలి.ధర్మారావు మనవరాలు చి. వైష్ణవి బాలసారె కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక.రాజన్నదొర హాజరయ్యారు.
ఈ సందర్భంగా చిన్నారి వైష్ణవిని ఆశీర్వదించిన అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో సాలూరు పట్టణ నాయకులు, అభిమానులు,బంధువులు తదితరులు పాల్గొని చిన్నారికి తమ ఆశీస్సులు అందజేశారు.

## అంగరంగ వైభవంగా ఐదవ రోజు ఘనంగా మొహర్రం వేడుకలు

**- కులమాతాలకు అతీతంగా మొహరం వేడుకలు అందరు ఆహ్వానితులే**



**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :జూన్ 21:**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాజారాం గ్రామపంచాయతీలో కొలువై ఉన్న పీరీలు ఎంతో మహిమలతో అత్యంత పవిత్రమైనదిగా ప్రజలు భావిస్తారు. కుల మతాలకు తేడా లేకుండా భక్తిశ్రద్ధలతో ఈ మొహరం పండుగను రాజారాం గ్రామ ప్రజలు నిర్వహించారు.మొహర్రం పండుగలో ఐదవ రోజు పంచమిని ఎంతో అంగరంగ వైభవంగా మలీదలు, పూలు, పండ్లు, బెల్లం తో తయారైన శెర్బత్ ను పీరీల నిర్వహణ కమిటీ పెద్ద షేక్ అబ్దుల్లా ఇంటి నుండి తెచ్చి పీరీలకు నైవేద్యంగా పెట్టారు. పీరీల నిర్వహణ కమిటీ పెద్ద షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రాజారం గ్రామంలో కొలువుదీరిన పీరీలు ఎంతో మహిమలతో కూడినవి అని కొనియాడారు. చిన్న శరిగత్, గురువారం రోజు పెద్ద శరిగత్, పీరీల నిమజ్జనం ఉంటుందని ఆయన తెలిపారు. చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుండి ప్రజలు వచ్చి పీర్ల ప్రతిమలను ఊరేగిస్తూ భక్తి ప్రపత్తులతో ప్రార్ధనలు చేసి మొక్కులు చెల్లించుకుని, మతాలకు అతీతంగా ప్రజలు ఒకరికొకరు తోడుగా ఉంటూ సామరస్యంగా వేడుకలు నిర్వహించమని అభినందనలు తెలిపారు.

## రైతుల పక్షాన కోనేరు కోనప్ప ప్రెస్ మీట్

**జూన్ 21 కాగజ్‌నగర్**
కాగజ్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రైతుల సమస్యలపై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరత సమస్యను ప్రస్తావిస్తూ, యూరియా పంపిణీలో అమలు చేస్తున్న యాప్ యాప్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. యాప్ విధానం కారణంగా రైతులు ఇబ్బందులు పడు తున్నారని, సాంకేతిక సమస్యల వల్ల మందులు సకాలంలో అందడం లేదని ఆయన పేర్కొ న్నారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే, యాప్ అమలు చేసి, రైతులకు నేరుగా యూరియాను అందించడానికి స్పందించి అమలు చేయడానికి కోనేరు కోనప్ప డిమాండ్ చేశారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షలు అందేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని సూచిస్తోంది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అందేలా కృషి....
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్ గౌడ్




**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జూన్ 21 :**సమాజంలో జరిగే ప్రతి సంఘటనను ప్రజలకు చేరవేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్థంభంగా నిలుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సమ స్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయు) జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు అబ్దుల్ రహమాన్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూని యన్ నిరంతరం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మీడియా అక్రిడిటేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, ఇతర రాయితీలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పలువురు పాత్రికేయులకు మీడియా అక్రిడిటేషన్ కార్డులను అందజేశారు. వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల వృత్తి ఎంతో బాధ్యతాయుతమైనదని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. అలాంటి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు ఇంకా అక్రిడిటేషన్ కార్డులకు దూరంగా ఉన్నారని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని అబ్దుల్ రహమాన్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు కేవలం గుర్తింపు పత్రం మాత్రమే కాకుండా జర్నలిస్టులకు లభించే అనేక ప్రభుత్వ ప్రయోజనాలకు మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా, సంక్షేమ నిధులు, విద్యా సదుపా యాలు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించేలా యూనియన్ తరఫున నిరంతరం ప్రయత్నాలు కొనసా గిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న విలేకరులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ తమ విధులను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం మీడియా రంగం ఎన్నో మార్పులకు లోనవుతోందని, డిజిటల్ మీడియా విస్తరణతో పాటు జర్నలిస్టులపై పని భారం పెరిగిందని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో జర్నలిస్టుల హక్కులు, భద్రత, వృత్తి గౌరవం కాపాడేందుకు సంఘటిత శక్తి అవసరమని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొనే బెదిరింపులు, ఒత్తిళ్లు, వివక్ష వంటి అంశాలపై యూనియన్ గట్టిగా స్పందిస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, జర్నలిస్టులపై దాడులు లేదా వేధింపులు జరిగిన సందర్భాల్లో సంఘం తరఫున న్యాయపరంగా కూడా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పాత్రికేయుల వృత్తి స్వేచ్ఛను కాపాడేందుకు అవసరమైన ప్రతి చర్య తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండాలని, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని అబ్దుల్ రహమాన్ పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి జర్నలిస్టుల ఉమ్మడి ప్రయోజనాల కోసం కలిసి పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం చేపట్టే ప్రతి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు అందుకున్న పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. తమ సమస్యలపై స్పందిస్తూ అండగా నిలుస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రహమాన్, ప్రకాష్ గౌడ్, పాత్రికేయుడు సురేష్,సతీష్ గౌడ్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ది స్కౌట్స్ & గైడ్స్ ఆర్గనైజేషన్‌లో స్కౌట్ మాస్టర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగింపు

**- ఎస్ జి ఓ జిల్లా కమిషనర్ కుమ్మరి రాజ్ కుమార్....**




**కొమరం భీమ్ ఆసిఫాబాద్,: జూన్ 21 :**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మండలాల వారీగా ది స్కౌట్స్ & గైడ్స్ ఆర్గనైజేషన్ లో స్కౌట్ మాస్టర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నట్లు జిల్లా కమిషనర్ కుమ్మరి రాజ్‌కుమార్ తెలిపారు.ఇప్పటికే ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ గడువును నిరుద్యోగ యువత అభ్యర్థన మేరకు పొడిగించినట్లు ఆయన వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు 2026 జూన్ 22 నుండి 2026 జూన్ 24 వరకు ప్రతిరోజూ ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తుల సమర్పణ స్థలం:ది స్కౌట్స్ & గైడ్స్ జిల్లా కార్యాలయం,ఇంటి నంబర్: 1-156/జనకపూర్ మెయిన్ రోడ్, రామ్ మందిర్ సమీపంలో,కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా. అర్హతలు:ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.స్త్రీ, పురుషులు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చు.వేతనం:నెలకు రూ. 15,000/-జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు:సెల్: 93814 80646 కు సంప్రదించగలరని జిల్లా ఎస్ జిఓ కమిషనర్ కుమ్మరి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సిర్పూర్ వెంటనే పేపర్ మిల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎన్నికలు నిర్వహించాలి : మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని కోనేరు కోనప్ప

**జూన్ 21 కాగజ్‌నగర్:** సిర్పూర్ పేపర్ మిల్‌లో కార్మిక సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించి, కార్మికులకు న్యాయం చేయాలని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ, సిర్పూర్ పేపర్ మిల్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం రిలే నిరాహార దీక్షకు పూర్తి మద్దతు తెలిపారు. సిర్పూర్ పేపర్ మిల్ అనేది వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు జీవనా ధారమని, మిల్ అభివృద్ధి చెందితేనే అన్నారు. అయితే, ప్రస్తుతం కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నప్పటికీ, ప్రభుత్వం మరియు యాజమాన్యం వాటి పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది.
కార్మిక సంఘ ఎన్నికలు ఎన్నో నెలలుగా పెండింగ్‌లో ఉండటం వల్ల కార్మికులకు కాకుండా పోతున్నాయని ఆయన తెలియ జేశారు. ఎన్నికల్లో ఎన్నారై కార్మికుల సంఘానికే కార్మికులు మాట్లాడే హక్కు ఉందని, అందువల్ల తక్షణమే ప్రజాస్వామ్య

# కాగజ్ నగర్ పట్టణంలో ప్రయివేటుపాఠశాలలలోఅధిక ఫీజుల దోపిడీ’

- పట్టించుకొని అధికారులు...
- ప్రభుత్వము వెంటనే స్పందించి, తనిఖీలు నిర్వహించి అరికట్టాలి..
- పొన్న రమేష్ విద్యార్థి నిరుద్యోగ జేఏసి..జిల్లా కన్వినర్....



**కొమరంబీమ్ ఆసిఫాబాద్:జూన్ 21**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో నిరుద్యోగ జే ఏ సి జిల్లా కన్వినర్ పొన్న రమేష్ ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు, వారు మాట్లాడుతూ కాగజ్నగర్ ప్రయివేట్ పాఠశాలలలో టీచర్ల కు, చాలీచాలని అతి తక్కువ జీతతాలు, 8000- 15000 (వివిధ స్కూల్ లలో), 10 వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల (పేరెంట్స్ ), నుండి ఫీజు మాత్రమ సుమారుగా 20000- నుండి 45000 వేల రూపాయలు (వివిధ పాఠశాలల లో )వసూలు చేస్తున్నారు, ఐడి కార్డు ఉండదు, టీచర్స్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ హోల్డింగ్ చేసికొని, వారికి కస్టోడియన్ (రేసుకివెడ్ కాపీ )ఇవ్వరు, హోల్డి ంగ్ ఒరిజినల్సర్టిఫికెట్స్ ఐస్ ఏ క్రైమ్ , వీరికి కనీసం ప్రొఫ్ (ప్రొవిడెంట్ ఫండ్ ) సౌకర్యం కూడా లేదు, ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన టీచర్స్ కి గ్రాట్యుటీ కూడా ఇవ్వాలి, ( గ్రాట్యుటీ యాక్ట్ - 1972), అటు విద్యార్థుల ఫీజులకు ఒక లెక్క లేదు, టీచర్ల జీతాలకు ఒక విధానం లేదు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రయివేట్ టీచర్స్ ను, ఆర్థిక దోపిడీకి గురిచేస్తున్నారు. నోట్స్,బుక్స్ వర్క్ -బుక్స్ గైడ్స్ , యూనిఫామ్ లు వాళ్ళు చెప్పిన దగ్గరే మరియు వాళ్లు చ్ఛ?ప్పిన ధరలకే కొనాలి, ఒక బుక్ - స్టాల్ వద్దానైతే స్కూల్ నేమ్ , క్లాస్ బుక్స్ ఉ ఫీ అంటూ, స్టికర్ అతికించారు, వాళ్ళు చెప్పిన పబ్లికేషన్స్ ఎం ఆర్ పి లేకున్నా కొనాలి, రసీదు కూడా ఉండదు, ఎందుకంటే, సదరు బుక్ షాప్,క్లోత్ షాప్ యజమాని కోట్లలో వ్యాపారం చేస్తూ, స్కూల్ యాజమాన్యాలకు లక్షలలో ఆశ చూపిస్తున్నారనేది ప్రచారంలో ఉంది. కొంతమంది, ప్రశ్నించలేక, ప్రశ్నిస్తే, ‘టి సి తీసుకొని వెళ్ళచ్చు’ అని అంటున్నారు. ఇందులో ఎవరి కమిషన్ ఎంతా? అధికారులకు నకీలి జీతాల లెక్కలు చూపిస్తున్నారా? అధికారుల పర్యవేక్షణ కరువైందా? అనే సందేహాలు కల్గుతు న్నాయి. ప్రభుత్వం, ఒకవైపు ఫీజుల నియంత్రణ కోసం అడుగులు వేస్తావుంటే, ప్రయివేటు విద్య సంస్థలు ఎలా దోచుకోవాలో ప్రయత్నాలు చేస్తున్నారు. మళ్ళీ ఇందులో కొన్ని సీబీస్ అనుమతి లేకున్నా, మరికొన్ని స్టేట్ పర్మిషన్ లేకున్నా, నడిపిస్తున్నారు, విద్యా సంస్థ అనేది, లాభాపెక్ష లేనిధి. ముఖ్యంగా పేరెంట్స్ కి గమనిక, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వారు, అప్పులు చేసి, ప్రైవేట్ జోలికి వెళ్ళద్దు అని, నాకు ఉన్నా టీచింగ్ అనుభవం (అసిస్టెంట్ . ప్రొఫెసర్ ఫర్ 10 ఇయర్స్ ) తో ఈ సలహా ఇస్తున్నాను, ప్రభుత్వం ఏర్పాటు చేసిన, ఫ్రీ -ప్రైమరి స్కూల్, ఈ /మ్ పాఠశాలలు అందుబాటులో ఉన్నాయి. మనం అనుకున్నట్టు ఆ ప్రైవేట్ పాఠశాలలో, ఎం క్వాలిటీ ఉంది?( కొన్ని పాఠశాలలో) సరియైన లాబ్స్ , లైబ్రరీ, ఫైర్ సేఫ్టీ, మంచినీటి, మరుగుదొడ్లు, ఆటస్థలం,లాంటి సౌకర్యాలు లేవవి , కావాల్సిన ఎన్ ఓ సి లు లేవని, అందుకే సంభందించిన అధికారులు తనిఖీ చేసి, నిబంధనలు అతిక్రమించిన స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని, పొన్న రమేష్ ఎం ఏ సేట్ ఎల్ ఎల్ బి విద్యార్థి నిరుద్యోగ జేఏసీ , జిల్లా కన్వీనర్, జిల్లా ఆసిఫాబాద్ సెల్ నంబర్ 9966878142,, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గుర్రంపోడు మండల మహాసభ జయప్రదం..

**- నూతన కమిటీ ఎన్నిక**




**గుర్రంపోడు :జూన్ 21,** :కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారిందని ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన ఏఐటీయూసీ 5వ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం హరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మికులకు శాపంగా మారిందన్నారు. చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల కింద కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని, దీనివల్ల శ్రమదోపిడీ విపరీతంగా పెరుగుతోందని మండిపడ్డారు.ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల మార్పులను వేగంగా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిఘటించేందుకు సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, వచ్చే జులై 19వ తేదీన నల్లగొండ జిల్లా ఏఐటీయూసీ మహాస భలను గుర్రంపోడులోనే ఘనంగా నిర్వహి ంచనున్నట్లు ఆయన వెల్లడి ంచారు.మహాసభ అనంతరం గుర్రంపోడు మండల ఏఐటీయూసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఆర్. లక్ష్మీపతి, అధ్యక్షులుగా ఎస్.కే. అమీర్, ఉపాధ్యక్షులుగా జాల నరసింహ, కుందనపల్లి నారాయణ, కొండ మహేష్, ప్రధాన కార్యదర్శిగా జాల పెదనరసింహ, సహాయ కార్యదర్శులుగా డి. శ్రీను, పోలేని సత్తయ్య, కోశాధికారిగా తవిటి వెంకన్నలతో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు టి. బిక్షం, వెంకన్న, జాల చిన్న నరసింహ, నారాయణ, పి. సత్తయ్య, కే. మహేష్, బి. శ్రీను, షఫీ, కోటేష్, జానీ, లింగయ్య, కలీల్ తదితరులు పాల్గొన్నారు


## తండ్రి అడుగుజాడల్లో ముందుకు సాగుతూ



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 21, నాన్న...మీ మనసే వెన్న అమృతం కన్నా ఆది ఎంతో మిన్న అంటూ తమ తండ్రి గురించి పాడిన పాట గుర్తుకువస్తుంది....తండ్రి అంటే రియల్ హీరో...పిల్లలు తమ తండ్రిని దారి చూపే దిక్సూచి గా భావించి తమ తండ్రి చూపిన అడుగుజాడల్లో నడుస్తూ ఉంటారు కొందరు డాక్టర్ల కుమార్తెలు డాక్టర్ వృత్తి ఎంచుకుంటారు. కొందరు టీచర్ పిల్లలు టీచర్లుగా సమాజాన్ని తీర్చిదిద్దుతారు.

అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు జన్ని ముత్యాలు కుమార్తెగా ఆయన చూపిన బాటలో పయనిస్తూ ఎమ్మెల్సీగా చేశారు ప్రస్తుతం ఎమ్మెల్యేగా, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రిగా సేవలందిస్తున్నారు. ఫాదర్స్ డే సందర్భంగా తన తండ్రితో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశారు."మీ శాంతం, మీ ఓపిక, మీ క్రమశిక్షణ, మీ నీతి నిజాయితీ, మీ వాక్చాతుర్యం, మీ నిత్య చిరు దరహాసం, మీ పరోపకారం, మీ ధైర్యం, మీ స్నేహ భావం, ఇతరులపై మీరు చూపించే గౌరవ మర్యాదలు.. ఇలా అన్నీ మంచి లక్షణాల ఆణిముత్యం, మా నాన్న దివంగత జన్ని.ముత్యాలు మీ కూతురు గా పుట్టడం నా అదృష్టం నాన్న" అని అన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పలు గ్రామాలలో బాధితులకు ఆర్థిక సహాయం



గుర్రంపోడు జూన్ 21 : గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గోపాల్ రెడ్డి.. ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం కొప్పుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ర శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆయనను కలిసి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా, ఇటీవల మరణించిన తరి నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన భార్య వెంకటమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్, వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముడుసు పవన్, గంటే కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై నీటిలో బైఠాయించి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నిరసన..

**– రహదారి సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోన**



బిచ్కుంద:జూన్ 21, :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత (బీ ఆర్ ఎస్)ప్రభుత్వ హయాంలో మంజూరైన సెంట్రల్ లైటింగ్‌తో పాటు రోడ్డు అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహస్తోందని ఆరోపిస్తూ జుక్క ల్ మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే వినూత్న నిరసన చేపట్టారు.గుంతలతో నిండి పోయిన రోడ్డుపై వర్షపు నీటిలో కూర్చొని ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. దుమ్ము, బురద, నీటి నిల్వలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల (బీ,ఆర్,ఎస్)నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే గారికి మద్దతు తెలిపారు.ప్రజల సమస్యలపై రాజీ లేదు... రోడ్డు పనులు పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగుతుంది అని మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేస్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## యోగా అనేది డైలీ లైఫ్ స్టయిల్ లో భాగమవ్వాలి...



పార్వతిపురం మన్యం జిల్లా,సాలూరు,జూన్ 21,:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి, ప్రపంచ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా పాచిపెంట మండలం పి. కోనవలస రెసిడెన్షియల్ కళా శాల పాఠశాల లో ఏ.ఎం.సి ఛైర్మెన్ ముఖి సూర్యనారాయణ , పాచిపెంట మండల టిడిపి ప్రెసిడెంట్ గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో ఏంపిడిఓ బి.వి. జె.పాత్రో, మండల విద్యా శాఖాధికారులు కే. వీ. సత్యనారాయణ, సతీష్, మండల స్థాయి అధికారులు కళాశాల ఇంచార్జి పెంట సత్యనారాయణ సూర్యనమస్కారాలు,యోగాసనాలు, మెడిటేషన్ చేయించారు..ఈ సందర్భంగా రేపటి పౌరులుగా భావితరానికి వెలుగు దివ్వెలు గా మారనున్న విద్యార్థులు ఈ కార్యక్రమం లో ప్రాక్టీస్ లో నేర్చుకున్న యోగాసనాలు నిత్యం చేయడం ద్వారా శారీరక ధారుద్యం వలన ఆరోగ్యం గా ఉంటూ ఆరోగ్య వికసిత భారత దేశంలో భాగస్వాములు కావాలని అదే మన ప్రధానమంత్రి మోడీ మరియు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షల అని చెప్పారు...కార్యక్రమ పీడీ ఇంకా యోగ ఇంచార్జి లు నిర్వహించారు.

## సాలూరులో ఘనంగా "ఇంటర్నేషనల్ యోగా డే"



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 21, అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సాలూరు టౌన్ లో ఆదివారం ముందుగా ఉదయం 05.30 గంటల నుండి 06:30 గంటల వరకు అగ్నిహోత్రము, అనంతరం సాలూరు పుర వీధుల గుండా(సత్యసాయి ధ్యాన మండలి నిత్య సాధన కేంద్రం నుండి చిన బజార్, డీలక్స్ సెంటర్, కోటవీధి జం. పెద కోమటి పేట, డబ్బివీధి, నాలుగు రోడ్ల ప్రధాన కూడలి వరకు)ప్లకార్డులు చేతబట్టి ర్యాలీ నిర్వహించడం జరిగింది. తాహాసిల్దార్ ఆఫీస్ జంక్షన్ బోసు బొమ్మ ప్రధాన కూడలి వద్ద యోగ ఆసనాలు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బోసు బొమ్మ మీదుగా శివాజీ బొమ్మ సెంటర్ మీదుగా మన నిత్య సాధన కేంద్రానికి చేరుకుని కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మబంధువులందరికీ యజ్ఞ ప్రసాదం అందించడంతో కార్యక్రమం ముగిసింది.

శ్రీ సత్య సాయి ధ్యాన మండలి ఇంకా పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూమెంట్ సాలూరు వారు మన లక్ష్యం న్యూస్ కు తెలిపారు.

## పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ అభినందన గ్రంథానికి వ్యాసాల ఆహ్వానం

**– చివరి తేదీ జూలై 15**
**– 50వ జన్మదిన మహోత్సవ సందర్భంగా గ్రంథ ఆవిష్కరణ**
**– ఏర్పాటు చేస్తున్న శిష్య బృందం**



జుక్కల్: జూన్ 21, :సంగారెడ్డి జిల్లా మల్లయ్య గిరి, దేగల్ మడి పీఠాధిపతి పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ 50వ జన్మదిన మహో త్సవాన్నీ పురస్కరించుకొని ప్రత్యేక వ్యాసాలను ఆహ్వానిస్తు న్నారు. ఈ సందర్భంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ శిష్య బృందం ఒక ప్రకటన విడుదల చేశారు. పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత రానున్న 50వ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక అభినందన గ్రంథాన్ని ఆవిష్కరించనున్నారు. అందుకోసం ఇప్పటి నుంచే ఆహ్వానితుల నుంచి ప్రత్యేక వ్యాసాలు, కవితలు ఆహ్వానిస్తున్నారు. వీటిని వచ్చే నెల 15వ తేదీ లోపు కవితలు, వ్యాసాలు పంపించాలని శిష్య బృందం పేర్కొంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో ఇప్పటివరకు అనేక ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించి వేలాది కుటుంబాల్లో జీవన వెలుగులు నింపిన డాక్టర్ బసవలింగ అవధూత 50వ జన్మదినోత్సవ అన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శిష్య బృందం ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగానే అవధూత ప్రవచనాలు విన్న వారు తమ అభిప్రాయాలను వ్యాసాలు, కథల రూపంలో కవితల రూపంలో పంపించాల్సిందిగా వారు కోరారు. తన ప్రవచనాల ద్వారా దేశభ క్తి, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక చైతన్యం, సామాజిక స్పృహ వంటి అంశాలను నింపి వారిని సన్మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారు. ఈ సంద ర్భంగా సాహితివేత్తలు రచయితలు, కవులు, అభిమానులు, శిష్యులు ఇలా ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను పంపించాల్సిందిగా శిష్యబృందం కోరింది. పూజశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత ప్రవచనాలను భావిత రాలకు అందించాలనే లక్ష్యంతో ఈ అభినందన గ్రంథాన్ని రూపొందించనున్నట్లు వారు పేర్కొన్నారు.. అవధూతుల జీవితం మరియు సాధనలను బాగా తెలిసిన సాహితీవేత్తలు, రచయితలు, శిష్యులు జూన్ 15లోపు వ్యాసాలను రాసి, యూనికోడ్లో టైప్ చేసి, ంయ్‌అంప్రనిబఝితీ121అనే ఇ-మెయిల్ చిరునామాకు పంపవచ్చు.

మరింత సమాచారం కోసం మొబైల్ నంబర్ 8247533 862,6305290187 ఇతర వివరాలకు సతీష్ పాటిల్ ను సంప్రదించాల్సిందిగా కోరారు.....

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియపై కమిటీ సమావేశం

- **హైదరాబాద్‌లోతెలంగాణ ఉద్యమకారుల ప్రభుత్వ గుర్తింపు కమిటీ**



ఉమ్మడి ఆదిలాబాద్ :జూన్ 21, :హైదరాబాద్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారకం అమరజ్యోతిని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సల హాదారు, కమిటీ చైర్మన్ కే. కేశవరావు గారు, రవాణా, బీసీ సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, శాసనమండలి సభ్యులు ప్రొ.కోదండరాం మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి అమ రులకు నివాళులర్పించారు.అనంతరం కమిటీ చైర్మన్ కే. కేశవరావు గారి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వివిధ రూపాల్లో పాల్గొన్న ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు, కళాకారులు, రచయి తలు, న్యాయవాదులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితర వర్గాలతో దశలవారీగా సంప్రదింపులు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ నెల 23వ తేదీ నుంచి అమరజ్యోతి కేంద్రంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహిం చేం దుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో సలహాలు, సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.

తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపి ఉద్యమకారుల గుర్తింపుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తెలంగాణ అమరవీరుల స్మారకం అమరజ్యోతిని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సలహాదారు, కమిటీ చైర్మన్ కే. కేశవరావు,రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, శాసనమండలి సభ్యులు ప్రొ.కోదండరాం మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మోతె శోభన్ రెడ్డి అమరులకు నివాళులర్పించారు.

అనంతరం కమిటీ చైర్మన్ కే. కేశవరావు నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వివిధ రూపాల్లో పాల్గొన్న ఉద్యమకారులు, విద్యార్థి నాయకులు, కళాకారులు, రచయితలు, న్యాయవాదులు, ప్రజా సంఘాల ప్రతినిధులు తదితర వర్గాలతో దశలవారీగా సంప్రదింపులు నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ నెల 23వ తేదీ నుంచి అమరజ్యోతి కేంద్రంగా వివిధ వర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించనున్నారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో సలహాలు, సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.

తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములైన అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపి ఉద్యమకారుల గుర్తింపుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## పాఠశాల ప్రహరీ గోడ,నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల పరిశీలన






నిర్మల్ జిల్లా: జూన్ 21 : నర్సాపూర్ (జి) మండలం తిమ్మాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ మరియు నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ ఆలూర్ రాజేందర్ పరిశీలించారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడ రాజీ పడకూడదని సర్పంచ్ అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణిత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రస్తుతం గ్రామంలోని ఉన్న సమస్యల కోసం ప్రతినిత్యం గ్రామంలో తిరుగుతూ ఎటువంటి సమస్యనైనా తాను తీర్చాలని ఉద్దేశంతోనే గ్రామంలో తిరుగుతూ తన సొంత పనులను వదులుకొని కూడా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో తాను ఎల్లవేళల అభివృద్ధి కోసం పాటుపడు తున్నానని తెలియజేశారు. నిస్వార్థంగా బాధ్యతగా గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ గుండెల్లో పెట్టుకుంటారని గ్రామస్తులందరూ సర్పంచును కొని యాడారు . ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కండెల సత్యం, ఉద్గిరి ఎర్రన్న, ప్రభాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు ఎల్‌నినో దెబ్బ దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు



దేశవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు అన్ని రంగాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రుతుపవనాలు వచ్చినట్టే వచ్చి వెళ్లిపోవడంతో ఇప్పటి వరకు దేశీయంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురియలేదు. ఈ దెబ్బకు దేశీయ ఆటోమొబైల్ రంగంపై తీవ్రస్థాయిలో ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలున్నాయని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది.ప్రధానంగా కార్ల విక్రయాలతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు సింగిల్ డిజిట్‌కు పరిమితం కానున్నదని వెల్లడించింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహన విక్రయాలు 3 శాతం నుంచి 5 శాతం వరకు మాత్రమే వృద్ధి నమోదుకావచ్చునని అంచనావేస్తున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు ధరలు భగ్గుమనడం, మరోవైపు వాహన ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచడం కూడా విక్రయాల వేగానికి కళ్లెం వేయనున్నాయని పేర్కొన్నది.మరోవైపు, ఈ ఏడాది కమోడిటీ ఉత్పత్తుల ధరలు భగ్గుమనడం, వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో కొనుగోలుదారులు వేచిచూసే దోరణి అవలభించే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుతం ద్విచక్ర వాహన ఇండస్ట్రీ ఆశాజనక పనితీరు కనబరుస్తున్నప్పటికీ భవిష్యత్తులో డిమాండ్ పడిపోయే అవకాశాలు ఎకువగా ఉన్నాయని హెచ్చరించింది. ఈ రంగం పలు సవాళ్లను ఎదుర్కొంటున్నదని, వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, సరఫరా వ్యవస్థ కోసం అధికంగా నిధులు వెచ్చించడంతో వాహన తయారీ సంస్థలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నదని పేర్కొన్నది.ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ఇంధన ధరలు భగ్గుమనడంతో విద్యుత్తుతో నడిచే వాహనాలకు ఎనలేని డిమాండ్ నెలకొన్నది. మే నెలలో దేశీయంగా 1,72,148 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కిందటేడాది ఇదే నెలలో అమ్ముడైన దాంతో పోలిస్తే 71.7 శాతం అధికం.



JUNE
22
బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు
మా అన్న
కొండకళ్ల శ్రీనివాస్ రెడ్డి గారికి
ఇవే మా హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
TEAM KSR


JUNE
22
బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు
మా అన్న
కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి గారికి
ఇవే మా హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు
TEAM KSR

సోమవారం, జూన్ 22, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12



## అప్పుడు 'పెద్ది' సినిమాను రిజెక్ట్ చేసింది.. ఇప్పుడు హీరోనే డామినేట్ చేసింది..

శుక్రవారం (జూన్ 19) విడుదలైన విజయ్ ఆంటోని సినిమా వంద దేవుళ్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. గతంలో బిచ్చగాడు వంటి బ్లాక్ బస్టర్ ను తెరకెక్కించిన శశినే ఈ సినిమాకు కూడా దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విజయ్ ఆంటోనితో పాటు స్వాసిక విజయ్, అజయ్ ధిషన్, లిజోమోల్ జోస్, కరుణాస్, శక్తి, కావ్య అనిల్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. నిజ జీవితంలో జరిగిన కొన్ని సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు శశి ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.ఈ సినిమాలో విజయ్ ఆంటోనితో పాటు స్వాసిక విజయ్, అజయ్ ధిషన్, లిజోమోల్ జోస్, కరుణాస్, శక్తి, కావ్య అనిల్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. నిజ జీవితంలో జరిగిన కొన్ని సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు శశి ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.కాగా ఈ సినిమాలో హీరో విజయ్ ఆంటోని అయినప్పటికీ స్వాసిక విజయ్ పాత్ర హైలెట్ అని చెప్పవచ్చు. ఇద్దరు పిల్లల తల్లిగా, ఒంటరి మహిళగా ఆమె అభినయం ఆడియెన్స్ తో కన్నీళ్లు పెట్టిస్తోంది. నిజం చెప్పాలంటే చాలా సీన్లలో ఆమె హీరో విజయ్ ఆంటోనినే డామినేట్ చేసింది.కాగా ఈ సినిమాలో హీరో విజయ్ ఆంటోని అయినప్పటికీ స్వాసిక విజయ్ పాత్ర హైలెట్ అని చెప్పవచ్చు. ఇద్దరు పిల్లల తల్లిగా, ఒంటరి మహిళగా ఆమె అభినయం ఆడియెన్స్ తో కన్నీళు పెట్టిస్తోంది. నిజం చెప్పాలంటే చాలా సీన్లలో ఆమె హీరో విజయ్ ఆంటోనినే డామినేట్ చేసింది. తమిళ సినిమా ఇండస్ట్రీకి చెందిన స్వాసిక విజయ్ గతంలో 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ తల్లిగా నటించే ఛాన్స్ వస్తే రిజెక్ట్ చేసిందట. ఇప్పుడు వంద దేవుళ్లు సినిమాలో తన నటనతో ఏకంగా హీరోనే డామినేట్ చేసిందీ అందాల తార.తమిళ సినిమా ఇండస్ట్రీకి చెందిన స్వాసిక విజయ్ గతంలో 'పెద్ది' సినిమాలో రామ్ చరణ్ తల్లిగా నటించే ఛాన్స్ వస్తే రిజెక్ట్ చేసిందట. ఇప్పుడు వంద దేవుళ్లు సినిమాలో తన నటనతో ఏకంగా హీరోనే డామినేట్ చేసిందీ అందాల తార. సూర్య, త్రిష హీరో, హీరోయిన్లుగా నటించిన కరుప్పు (వీరభద్రుడు) సినిమాలోనూ స్వాసిక నటించింది. బుల్లితెర నటిగా కెరీర్ ప్రారంభించిన ఆమె పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి చేసిందిసూర్య, త్రిష హీరో, హీరోయిన్లుగా నటించిన కరుప్పు (వీరభద్రుడు) సినిమాలోనూ స్వాసిక నటించింది. బుల్లితెర నటిగా కెరీర్ ప్రారంభించిన ఆమె పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లో సందడి చేసింది కాగా ఓ టీవీషోలో తనతో కలిసి నటించిన ప్రేమ్ జాకబ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకుంది సానటనతో ఏకంగా హీరోనే డామినేట్ చేసిందీ అందాల తార.తమిళ సినిమా ఇండస్ట్రీకి చెందిన వసిక విజయ్. ప్రస్తుతం కెరీర్, ఫ్యామిలీ పరంగా లైఫ్ ను బాగా ఎంజాయ్ చేస్తోందీ అందాల తార. వంద దేవుళ్లు సినిమా రిలీజ్ నేపథ్యంలో ఈ ముద్దుగుమ్మ ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరలవుతున్నాయి.

కాగా ఓ టీవీషోలో తనతో కలిసి నటించిన ప్రేమ్ జాకబ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకుంది స్వాసిక విజయ్. ప్రస్తుతం కెరీర్, ఫ్యామిలీ పరంగా లైఫ్ ను బాగా ఎంజాయ్ చేస్తోందీ అందాల తార. వంద దేవుళ్లు సినిమా ఈ ముద్దుగుమ్మ ఫొటోలు ఇప్పుడు నెట్టింట బాగా వైరలవుతున్నాయి.



## మనసుకు విశ్రాంతి కావాలి

ప్రస్తుత డిజిటల్ యుగంలో సెలబ్రిటీలు తమ అభిమానులకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు సోషల్ మీడియాను ప్రధాన వేదికగా చేసుకుంటున్నారు. అయితే, నిరంతర ఆన్‌లైన్ ప్రెజెన్స్ కారణంగా ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి కొంతమంది తారలు డిజిటల్ డిటాక్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా ఈ జాబితాలోకి చేరారు ప్రముఖ నటి కాయదు లోహర్. 'డ్రాగన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన ఆమె, తాజాగా సోషల్ మీడియాకు తాత్కాలిక విరామం ప్రకటిస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.జీవితంలో రోజూ ఎదుర్కొనే మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి, అలాగే ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాయదు తెలిపారు. ఈ విషయమై ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రత్యేకమైన పోస్ట్‌ను పంచుకున్నారు. "సోషల్ మీడియా నుంచి చిన్న విరామం తీసుకుంటున్నాను. సాధారణంగా మనం అలసిపోయినప్పుడు శరీరానికి విశ్రాంతి ఇస్తాం, అదే విధంగా మన మనసుకూ విశ్రాంతి అవసరం. అందుకే స్క్రీన్‌కు, డిజిటల్ ప్రపంచానికి కొంతకాలం దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నాతో నేను ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నాను" అని కాయదు తన పోస్ట్‌లో పేర్కొన్నారు.జీవితంలో రోజూ ఎదుర్కొనే మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి, అలాగే ప్రశాంతత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాయదు తెలిపారు. ఈ విషయమై ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ప్రత్యేకమైన పోస్ట్‌ను పంచుకున్నారు. "సోషల్ మీడియా నుంచి చిన్న విరామం తీసుకుంటున్నాను. సాధారణంగా మనం అలసిపోయినప్పుడు శరీరానికి విశ్రాంతి ఇస్తాం, అదే విధంగా మన మనసుకూ విశ్రాంతి అవసరం. అందుకే స్క్రీన్‌కు, డిజిటల్ ప్రపంచానికి కొంతకాలం దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. నాతో నేను ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నాను" అని కాయదు తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తనకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచిన అభిమానులకు, నెటిజన్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "నాకు నిరంతరం మద్దతుగా నిలిచి, నన్ను ప్రోత్సహించి, ఎనలేని ప్రేమను చూపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మీ సందేశాలు, మీరు చూపించే ఆదరణ నాకు ఎంతో విలువైనవి. నేను వ్యక్తిగతంగా కొంతకాలం సోషల్ మీడియాకు దూరంగా ఉన్నప్పటికీ, నా సినిమాలకు సంబంధించిన ఏవైనా ముఖ్యమైన అధికారిక అప్‌డేట్స్ ఉంటే, నా టీమ్ ఈ అకౌంట్ ద్వారా వాటిని షేర్ చేస్తుంది. త్వరలోనే మళ్లీ కలుద్దాం" అని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా తనకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచిన అభిమానులకు, నెటిజన్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## లారెన్స్ కాంచన 4లో స్టార్ హీరోయిన్.?

ఇంత అందమైన దెయ్యమా..! హారర్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో హారర్ నేపథ్యంలో విడుదలైన సినిమాలన్నీ దాదాపు సూపర్ హిట్స్ గా నిలిచాయి. ఇక రాఘవ లారెన్స్ తెరకెక్కించిన కాంచన సినిమా అయితే ప్రేక్షకులను విపరీతంగా భయపెట్టింది. అప్పటివరకు వచ్చిన హారర్ సినిమాలను బీట్ చేస్తూ లారెన్స్ తెరకెక్కించిన కాంచన సిరీస్ మంచి విజయాలను అందుకున్నాయి. మొదటిగా ముని సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు లారెన్స్.. తమిళ్ లో తెరకెక్కిన ఈ సినిమా తెలుగులోనూ విడుదలై హిట్ అయ్యింది. ఆతర్వాత వచ్చిన ముని 2: కాంచన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు లారెన్స్. ఆతర్వాత వచ్చిన ముని 3: గంగ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూడు సినిమాలకు దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ నటించి మెప్పించారు రాఘవ లారెన్స్.ప్రస్తుతం లారెన్స్ ముని 4: కాంచన 4తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పనులు శరవేంగా జరుగుతున్నాయి. అయితే ఈ సినిమాలో నటించిన హీరోయిన్ గురించి గత కొంతంకాలంగా సోషల్ మీడియాలో వార్తలు తెగ వినిపిస్తున్నాయి. స్టార్ హీరోయిన్ కాంచన 4 సినిమాలో దెయ్యంగా కనిపించనుందని టాక్ వినిపించింది. అలాగే హీరోయిన్ పూజా హెగ్డే కాంచన 4 సినిమాలో దెయ్యంగా నటిస్తుందని జోరుగా ప్రచారం జరిగింది.కానీ ఇప్పుడు మరో హీరోయిన్ పేరు తెర పైకి వచ్చింది. ఆమె ఎవరో కాదు క్రేజీ స్టార్ నయనతార. ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్ గా దూసుకుపోతున్న నయనతార కాంచన 4లో నటించనుందని తెలుస్తుంది. ఇటీవలే చిత్రయూనిట్ ఆమెను

## ఆ సినిమాకు అప్పుడే 4 కోట్ల కలెక్షన్స్



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు దర్శకుడు కె. రాఘవేంద్ర రావు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌లో అత్యంత కీలకమైన అడవి రాముడు చిత్రం గురించి, ఆనాటి సినీ వాతావరణం గురించి పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. జ్యోతి వంటి లేడీ ఓరియెంటెడ్ చిత్రాల తర్వాత, మాస్ కమర్షియల్ చిత్రం తీయాలనే ఆలోచనతో అడవి రాముడు వైపు మొగ్గు చూపినట్లు తెలిపారు. ఆ సినిమా అప్పట్లో వివరించారు. ఎన్టీఆర్ వంటి లెజెండరీ నటుడిని ఒక మాస్ పాత్రలో చూపించడానికి తానెలా ఆలోచించాడో రాఘవేంద్ర రావు వివరించారు. ఎన్టీఆర్ కనిపించగానే పూలు, హారతులు వేసే అభిమానుల మధ్య, ఏనుగుపై వస్తే ఎలా ఉంటుందనే ఆలోచనతో గజారోహణ సన్నివేశం రూపుదిద్దుకుందని చెప్పారు.అటవీ అధికారిగా కాకుండా, మొదట సాధారణ మనిషిగా వచ్చి అడవిలోని గిరిజనులతో కలిసి వారి గొప్పదనాన్ని తెలుసుకునే పాత్రను ఎందుకు ఎంచుకున్నారో వివరించారు. "కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు" అనే పాట సృష్టించి, తద్వారా గిరిజనుల ఆత్మవిశ్వాసాన్ని



## పెళ్లి చేసుకుంటారనుకుంటే ఇదేం ట్విస్ట్! ధనుష్- మృణాళ్ ఠాకూర్‌ల బ్రేకప్! కారణమదేనా?

కోలీవుడ్ సూపర్ స్టార్ ధనుష్ , బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రేమలో ఉన్నారని రూమర్లు వచ్చిన సంగతి తెలిసిందే. పలు సినిమా ఈవెంట్స్, ఫంక్షన్లలో వీరు జంటగా కనిపించడంతో ఈ ప్రేమ పుకార్లు నిజమేనని చాలా మంది అనుకున్నారు. 2025 ఆగస్టులో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా ప్రీమియర్‌లో ధనుష్, మృణాల్ కలిసి కనిపించారు. దీంతో వారిద్దరూ డేటింగ్ చేస్తున్నారనే పుకార్లు మొదలయ్యాయి. ఆ తర్వాత ధనుష్ హీరోగా నటించిన 'తేరే ఇష్క్ మే' సినిమా పార్టీకి హాజరై కూడా మృణాల్ వార్తల్లో నిలిచింది. ఇది కాకుండా, మృణాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ధనుష్ సోదరీమణులైన డాక్టర్ కార్తీక, విమలా గీతలను కూడా ఫాలో అవ్వడం ఈ జంట ప్రేమ పుకార్లకు మరింత బలన్నిచ్చాయి. అంతేకాదు వీరు త్వరలోనే పెళ్లి చేసుకుంటారని కూడా వార్తలు వచ్చాయి. హీరో ధనుష్ ఈ రూమర్లపై పెద్దగా స్పందించలేదు.. కానీ మృణాళ్ మాత్రం రియాక్ట్ అయ్యింది. ధనుష్ నాకు 'కేవలం ఒక మంచి స్నేహితుడు' మాత్రమేనని చెప్పుకొచ్చింది.

ఇక ఈ ఇద్దరికీ బాగా సన్నిహితులైన కొందరు ఇదే విషయంపై స్పందిస్తూ.. 'అవును, వారు డేటింగ్ చేస్తున్నారనేది నిజమే. కానీ అది ప్రారంభ దశలో ఉంది. వారిద్దరికీ ఒకే రకమైన విలువలు, ఆలోచనలు ఉండడంతో కలిసి నడుద్దామనుకుంటున్నారు. కానీ వారు తమ సంబంధాన్ని అధికారికం చేయడానికి ఇష్టపడటం లేదు' అని చెప్పుకొచ్చారు. ఇక ఈ ఏడాది ఫిబ్రవరిలో, వారిద్దరూ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్త పెద్ద సంచలనం సృష్టించింది. సాంప్రదాయ దక్షిణ భారత వివాహ వస్త్రధారణలో ఉన్న ధనుష్-మృణాల్‌ల 'ఏఐ' ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత, ఇది ఒక తప్పుడు పుకారు అని సినీ పరిశ్రమ వర్గాలు స్పష్టం చేశాయి.అయితే ఇప్పుడు ఫిల్మ్‌ఫేర్ నివేదిక ప్రకారం ధనుష్, మృణాల్ విడిపోయినట్లు సమాచారం. అయితే ఈ స్టార్ జంట విడిపోవడానికి గల కారణాలేవీ తెలియడం లేదని ఫిల్మ్ ఫేర్ పేర్కొంది. ఇదిలా ఉంటే.. బ్రేకప్ వార్తల గురించి అటు

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com